


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 14-10-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 31 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## తుపాను బాధితులను

# ఆదుకోండి

### తిత్లీ బీభత్సంపై ప్రధానికి చంద్రబాబు లేఖ

### తక్షణ సాయం కింద రూ.1200 కోట్లు అందించాలి



అమరావతి : తిత్లీ పెను తుపాను కలిగించిన బీభత్సంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.2,800 కోట్ల మేర నష్టం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. తక్షణ సాయం కింద రూ. 1200 కోట్లు విడుదల చేయాలని కోరారు.

తిత్లీ తుపాను కారణంగా విద్యుత్ రంగానికి రూ.500 కోట్లు, రహదారులు, భవనాల శాఖకు రూ. 100 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు మరో రూ.100 కోట్లు నష్టం వాటిల్లిందని వివరించారు. వ్యవసాయ, ఉద్యాన తోటలకు సంబంధించి రూ.1800 కోట్ల నష్టం వాటిల్లగా పశుసంవర్ధక, మత్స్యశాఖకు రూ.100కోట్ల మేర నష్టం కలిగిందని లేఖలో పేర్కొన్నారు. గ్రామీణ తరువాయి 2లో..

## తుపాను బాధితులకు అండగా ఉంటాం

- జనసేన అధినేత పవన్ కల్యాణ్
- విజయవాడలో జనసేన కేంద్ర కార్యాలయం ప్రారంభం



విజయవాడ: శ్రీకాకుళం జిల్లాలో తిత్లీ తుపాను విధ్వంసం తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని, తుపాను బాధితులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. విజయవాడలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయాన్ని మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్‌తో కలిసి ప్రారంభించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. జనసేన సైనికులు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సేవాకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. పార్టీలో కొత్తగా చేరిన నాదెండ్ల మనోహర్‌తో కలిసి సాయంత్రం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నట్లు చెప్పారు. విజయవాడలో జనసేన కేంద్ర పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకోవటం శుభపరిణామమని తరువాయి 2లో..

## భారత ఎరోస్పేస్ వ్యవస్థను నాశనం చేశారు

### కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ



బెంగళూరు: భారత ఎరోస్పేస్ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం నాశనం చేసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. రఫేల్ ఒప్పందంలో హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్ (హెచ్‌ఏఎల్)ను ఎందుకు భాగస్వామి చేయ లేదని ప్రశ్నిస్తున్న ఆయన... శనివారం ఆ సంస్థ ఉద్యోగులతో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా ట్విటర్ ద్వారా ఈ విషయాన్ని తెలుపుతూ... హెచ్‌ఏఎల్ సంస్థ అనేది భారత వ్యూహాత్మక సంపద. రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందం నుంచి దాన్ని తొలగించి ఏరోస్పేస్ రంగంలో దేశ భవిష్యత్తును నాశనం చేశారు. అనిల్ అంబానికి బహుమానం ఇచ్చారు. హెచ్‌ఏఎల్ ఉద్యోగులకు మద్దతు తెలపడానికి నేను బెంగళూరులో ఉన్నాను అని రాహుల్ పేర్కొన్నారు. ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు హెచ్‌ఏఎల్ వెలుపల ఉన్న ఓ హాల్‌లో తాను మరో సమావేశం ఏర్పాటు చేస్తున్నానని తనతో కలిసి ఇందులో పాల్గొనడానికి రావాలని ఆయన ప్రజలకు తరువాయి 2లో..

### మంచిరోజులు

## మళ్లీ వస్తాయి



- పాదయాత్రలో బాధితుల మొరకు హామీ
- ప్రజాసంకల్ప యాత్రలో సమస్యల వెల్లువ
- జగన్‌ను కలిసిన సాక్షర భారత్ కోఆర్డినేటర్లు

గజపతినగరం: ప్రజాసంకల్పయాత్రలో ఉన్న వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎదుట ప్రజలు తమ సమస్యల్ని ఏకరువు పెట్టారు. రాజకీయ కారణాల వల్ల తమను ఉద్యోగాల నుంచి తొలగించడం వల్ల ఉపాధి లేకుండా పోయిందని, కోర్టు ఆదేశాలను సైతం అమలు తరువాయి 2లో..

### కడప స్టీల్ ప్లాంట్‌పై

## వారంలో ప్రకటన

### కేంద్రమంత్రిని కలిసిన టీడీపీ ఎంపీలు

న్యూఢిల్లీ: కేంద్ర ఉక్కు శాఖ మంత్రి బీరేంద్ర సింగ్‌ను శనివారం టీడీపీ ఎంపీలు సుజనా చౌదరి, టీజీ వెంకటేష్, సీఎం రమేష్, తదితరులు కలిశారు. రాష్ట్రంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని ఎంపీలు వినతిపత్రం సమర్పించారు. కడప స్టీల్ మీరు చేస్తారా? మమ్మల్నే చేసుకోమంటారా? ఉక్కు కర్మాగారం ఏర్పాటుపై కేంద్రం స్పష్టమైన హామీ ఇవ్వాలని ఎంపీలు కోరారు. అనంతరం ఎంపీలు మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే పీపీపీ పద్ధతిలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంటుందని ఎంపీ సుజనా చౌదరి స్పష్టం చేశారు. కేంద్రమంత్రిని నిలదీసిన ఎంపీలు కేంద్రమంత్రిని నిలదీసిన ఎంపీలు ఉక్కు కర్మాగారం ఎందుకు ఆలస్యం చేస్తున్నారని, ఏపీకి ఏమీ చేయకూడదని నిర్ణయానికి వచ్చారా? అని కేంద్రమంత్రిని నిలదీసినట్లు సీఎం రమేష్ చెప్పారు. తమ డిమాండ్లపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని భేటీ తరువాయి 2లో..












# చంద్రన్న పెళ్లికానుక పంపిణీ



భీమునిపట్నం : భీమిలి డివిజన్ 22వవార్డు ఎగువపేటలో వివాహం చేసుకుంటున్న చీపిల్లి నాగమణి, కాళిదాసు లకు 35, 000 చంద్రన్న పెళ్లికానుక ను భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు, అందించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి అమ్మాయి పెళ్ళి భారం కాకూడదనే దృక్పథంతో ఈ పథకం పెట్టారని, ఎన్నికల మేనిఫేస్టులో లేనివి కూడా అవసరానుగుణంగా ఇలాంటి సంక్షేమ పథకాలు పెడుతున్నారని తెలియజేసారు. ఇంతే కాకుండా ప్రతీ గ్రామానికి సిసి రోడ్లు,కాలువలు, సామాజిక భవనాలు నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసరపు నాగరాజు, పెంటపిల్లి యోగీశ్వర్రావు, కనకల అప్పల నాయుడు, వాడమొదలు సత్యారావు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ,గూడపు రాజు ,రాజగిరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు



సింహాచలం : సింహాద్రి అప్పన్నను శనివారం అనేకమంది ప్రముఖులు దర్శించుకున్నారు ఏపీ పీ ఆర్ సీ కమిటీ అడిషనల్ సెక్రటరీ కె వి యెస్ కె పాపారావు మరియు ఏపీ ఎఫ్ డి సీ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ యెన్ ప్రతాప్ కుమార్ ఐ ఎఫ్ యెస్ దర్శించుకున్నారు .ముందుగా ఆలయ అధికారులు వీరికి ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలుకగా అంతరాలయంలో వీరి గోత్రనామములుతో ప్రత్యేకార్చనలు చేయగా అనంతరం కప్పస్థంభ ఆలింగనం చేసుకోగా అనంతరం బేడామండపంలో వీరికి వైదికులు వేదాశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వీరికి స్వామి చిత్రపటం ప్రసాదం అందజేశార.

## ఘనంగా సునీల్ జన్మదిన వేడుకలు

అనకాపల్లి : ప్రముఖ వ్యాపారవేత్త జనసేన కార్యకర్త కాండ్రేగుల సునీల్ జన్మదిన వేడుకలు స్ధానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేనపార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొణతాల సీతారాం సమక్షంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా సునీల్ సీతారాం సమక్షంలో కేక్ కట్ చేసారు. అనంతరం సీతారాం జనసేన కార్యకర్తలు సునీల్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కోలగట్లకు లాయర్ల మద్ధతు

విజయనగరం:రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ నుంచి అసంబ్లీకి పోటీ చేసే మొట్టమొదటి అభ్యర్ధిగా కోలగట్ల వీరబద్రస్వామిని ప్రకటించడంతో జిల్లాలో అనేక మంది హర్షం వ్యక్తం చేశారు. శనివారం తన గృహంలో గజపతినగరం, విజయనగరం నియోజక వర్గానికి చెందిన అనేకమంది న్యాయవాదులు తమ సంఘీభావం ప్రకటించారు. తమ అభ్యర్ధిని గెలిపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారు కోలగట్లను సత్కరించారు.

## నేడు ఉచిత హోమియో మెడికల్ క్యాంపు

భీమునిపట్నం : కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ భీమిలి ఆధ్వర్యంలో నేడు ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించ బడునని ఫౌండేషన్ చైర్మన్,మేనేజింగ్ ట్రస్టీ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి తెలిపారు. స్థానిక చిన్నబజార్ డచ్ రోడ్డు వద్ద ఉదయం 9గంటల నుంచి12.30వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్ లో అన్నిరకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.

## ఈ నెల 22, 23 తేదీల్లో వైన్‌షాప్, బార్లుపై నిషేదం

విజయనగరం: ఈనెల 22వ తేదీ ఉదయం 6 గంటల నుండి 24వ తదేఈ ఉదయం 6గంటల వరకు విజయనగరం మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని వైన్ షాపులు, బార్లు మూసివేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ ఆదేశించారు. శ్రీపైడితల్లమ్మ వారి సిరిమానోత్సవం సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉత్తర్వులను విధిగా అమలు చేయాలని, ఎవరైనా అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## దసరాకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

నర్సీపట్నం : దసరా పండుగను పురస్కరించుకొని నర్సీపట్నం నుంచి విజయవాడకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు నర్సీపట్నం ఆర్టీసి డిపో మేనేజర్ సర్యపవన్‌కుమార్ తెలిపారు. నర్సీపట్నం నుంచి వివిధ పుణ్యక్షేత్రాలు చూపించి విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనం అనంతరం తిరిగి నర్సీపట్నం తీసుకురావడానికి సరసమైన చార్జీలతో బస్సులు నడుపు తున్నామన్నారు. నర్సీపట్నం, అన్నవరం, విజయవాడకు రాను పోను బస్సు మొత్తానికి రూ.27,680లు, ఒక్కొక్కరికీ రూ.540లు చార్జీలు నిర్ణయించామన్నారు. నర్సీపట్నం నుంచి అన్నవరం, ద్వారపూడి పుణ్యక్షేత్రాలు చూపించి విజయవాడ తీసుకువెళ్లి తీసుకురావడానికి బస్సుకి రూ.29320లు, టిక్కెట్ ఒక్కంటికి రూ.570లు తీసుకుంటామని చెప్పారు. ఇదే ప్యాకేజీలో ద్వారకా తిరుమల కూడా చూపిస్తే చార్జీ రూ.600లు, బస్సు మొత్తం కావాలంటే రూ.30,960లు తీసుకుంటామన్నారు. ఈ ప్యాకేజీలో గొల్లల మామిడిడాడ పుణ్యక్షేత్రం అదనంగా చేర్చితే రూ.630లు అవుతుందన్నారు.

## వరద బాధితుల సహాయార్ధం

# సింహాచలదేవస్థానం 10 వేల పులిహోర ప్యాకెట్లు తరలింపు



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం తరుపున తిత్లీ తుఫాన్ తో అతలాకుతలమై తిన డానికి తిండి లేక అలమటిస్తున్న వరద బాధితుల కోసం శ్రీకాకుళం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సుమారు 10 వేల పులిహోర ప్యాకెట్లను దేవస్థానం సిబ్బంది సిద్ధంచేసి వ్యాన్ లో బాధితులకు పంపిణీ చేయుటకు శనివారం తరలిం చారు అక్కడకు చేరుకున్నాక అక్కడ అధికారుల సూచనలు మేరకు పంపిణీ చేపట్ట నున్నారు.

# ఆధ్యాత్మిక భావాలు సమాజానికి అవసరం

## ఎమ్మెల్సీ కోలగట్ల



విజయనగరం: నవరాత్రి మహొత్సవాల్లో భాగంగా స్థానిక ఎన్.సి.ఎస్ రోడ్డునందు ఉన్న శ్రీగణపతి కామేశ్వరి సహిత గాయత్రి ఆలయాన్ని శనివారం ఉదయం ఎంఎల్‌సి కోలగట్ల వీరబద్రస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జగన్మాత ఆశీసులు అందరికీ కలగాలని వేడుకున్నారు. శ్రీలలితా త్రిపుర సందరీదేవిని ఆయల నిర్వాహకులు ప్రత్యేకంగా అలం కరించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో కోలగట్లకు ఆహ్వానం పలికారు. వేదమంత్రోచ్ఛరణల మధ్య జరిగిన ఈ వేడుకను పలువురు తిలకించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సనాతన సంప్రదాయాలను కొనసాగిస్తూ ఆధ్యాత్మిక భావాలు కలిగినాడు సమాజం అన్నివిధాల ముందంజలో ఉంటుం దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పసుమర్తి గణేష్ కుటుంబ సభ్యులు, వై.ఎస్.ఆర్. పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మారం బాలబ్రహ్మారెడ్డి , పిళ్ళా వేణు, ఏ.నాగేశ్వరరావు, ఆల్తిజింబో, దారా రమేష్, పెంటపాటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# జి. భీమవరంలో సీతారాంకు బ్రహ్మరథం

అనకాపల్లి : కశింకోట మండలం జి. భీమవరంలో జనసేన నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాంకు అక్కడ ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. ఆ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయం ప్రారం భోత్సవానికి వెళ్లిన ఆయనను అడుగడుగునా ప్రజలు స్వాగతించారు. కార్యాలయ ప్రారంభం అనంతరం గ్రామానికి చెందిన 40 మంది జనసేనలో చేరారు. అతి చిన్న గ్రామమైన జి. భీమవరంలో ఈ సంఖ్యలో జనసేన చేరికలు సాధించడం పట్ల సర్వత్రా చర్చ జరుగుతోంది. ఇకపోతే చేరికలు అనంతరం సీతారాం మాట్లాడుతూ ప్రతి గడపలో ఒక జనసేన కార్యకర్త ఉండే రోజు త్వరలోనే ఉందని తెలిపారు. అనకాపల్లి జనసేన సైనికులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# ఉత్సవాల నిర్వహణే ప్రత్యేకత: జిల్లా కలెక్టర్



విజయనగరం: ఒక ప్రత్యేకత విజయనగర ఉత్సవాల్లో ఉందని దాని నిర్వహణ లో అది సంతరించుకుందని అన్ని స్థాయి పురుషులకు, మహిళలకు, ఉద్యోగులకు వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.హరి జవహర్‌లాల్ అన్నారు. స్థానిక రాజీవ్ ఇండోర్‌స్టేడియంలో విజయనగరం ఉత్సవాల సందర్భంగా జిల్లా పలు క్రీడల పోటీలను ఆయన ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ రెండు గేమ్‌ల్లో పాల్గొన్నారు. అలాగే విజ్జిస్టేడియంలో పురుషుల క్రికెట్ పోటీలకు టాస్ వేసి పోటీలు ప్రారంభించారు. ముందుగా తాను బ్యాటింగ్ చేశారు. మొదటి మ్యాచ్ పోలీసు- డిఆర్‌డిఎ టీమ్‌ల మధ్య హెూరాహెూరీగా జరిగింది. తరు వాత పోలీసు శిక్షణా కళాశాల్లో మహిళల కేరమ్స్, చెస్, స్కిప్పింగ్, మ్యూజికల్ ఛైర్, హేండ్ బాల్, టగ్ ఆఫ్ వార్ పోటీలను ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఆర్డీఓ జె.వి. మురళీ, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తిత్లీ నష్టంలో పశుల మృతికి నష్టపరిహారం అందజేత



విజయనగరం:ఈనెల 10వ తేదీన తల్లీ తుఫాను వల్ల సుమారు 30 కోట్ల రూపా యలు నష్టం జరిగింది.

పశు నష్టాన్ని సర్వే చేయగా సాలూరు మండలం మవుడి గ్రామంలో ఒక ఆవు మృతి చెందింది.

గుమ్మలక్ష్మీపురం మండలంలో మురడ గ్రామంలో ఒక దున్నఓతు మృతి చెందింది. విషయం తెలిసిన జిల్లా కలెక్టర్ అక్కడికక్కడే ఆవు యజమానిమర్రి థామస్‌కు 30 వేల రూ. చెక్కును, దున్నపోతు యజమాని కె.మూర్తికి 25 వేల రూ.చెక్కును విడుదల చేయగా సంయుక్త కలెక్టర్ జె.సీతా రామారావు పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు నరశింహులు ఆయా గ్రామాలకు వెళ్ళి నష్ట పరిహారం అందజేశారు.

# యోగాలో జే.జే పవర్ జిమ్ విద్యార్ధులు రాష్ట్రస్థాయికి



భీమునిపట్నం : విశాఖపట్నం పోర్టు స్టేడియం లో జరిగిన ఎ.పి.సి.ఎం.కప్ ఎస్.జి.ఎఫ్.ఆధ్వర్యం లో టోర్నమెంట్ మరియు సెలక్షన్ ల లో భీమిలి జే.జే పవర్ జిమ్ విద్యార్ధులు యోగాలో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు అండర్ 14 విభాగంలో నల్లా జస్మితా జ్యోతిర్మయి ,ఎ.కోమల్ కుమార్, అండర్ 17 విభాగంలో ఎం.మౌనిక, కొసన.కుమారి, పొన్నాడ. తేజశ్రీ లు ఎంపిక అయ్యారని జే.జే పవర్ జిమ్ ఫిట్ నెస్ ట్రైనర్ యోగా రాష్ట్ర రిఫరీ నల్లా. శ్రీనివాస రావు, నల్లా లక్ష్మి విద్యార్ధులను అభినందించారు.

మొదటి పేజీ తరువాయి

## తుపాను బాధితులకు అండగా ఉంటాం

నాదెండ్ల మనోహర్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనే మనస్తత్వం ఉన్న పవన్‌తో కలిసి పనిచేయాలనే తాను జనసేనలోకి చేరినట్లు వివరించారు. ఈ క్రమంలో దీర్ఘకాల పోరాటాలకు సైతం సిద్దంగా ఉన్నమని తెలిపారు. ఏపీ రాష్ట్ర అభివృద్ధికి ఎటువంటి త్యాగాలకైనా తాము వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈనెల 15న జరగనున్న జనసేన కవాతులో ప్రతి ఒక్క కార్యకర్త, అభిమాని పాల్గొనాలని పిలుపునిచ్చారు. మనోహర్‌తో తనకు పాఠశాల స్థాయి నుంచే పరిచయం ఉందని పవన్ తెలిపారు. జనసేన పార్టీ పెట్టిన తర్వాత ఆయన్ విలువైన సలహాలు, సూచనలు అందిచేవారని తెలిపారు. సరికొత్త రాజకీయ శకం ఏపీకి కావాల్సిన తరుణంలోనే జనసేన ఆవిర్భవించిందని కేవలం 2019 ఎన్నికల్లో గెలిచేందుకు మాత్రం కాదని పవన్ స్పష్టం చేశారు.

**ఐటీ దాడులపై మేమెందుకు స్పందించాలి?**

**మోడీ మాకేమైనా చుట్టమా? .. జనసేన అధినేత పవన్ కళ్యాణ్**

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అమరావతిలో పార్టీ ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా వివిధ అంశాలపై మాట్లాడారు. టీడీపీ నాయకులపై ఐటీ దాడులు జరిగితే తామెందుకు స్పందించాలని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. వారిపై ఐటీ దాడులు జరిగితే తామెందుకు స్పందించాలి? ఏపీ సీఎం కార్యాలయం, సచివాలయంలో ఐటీ దాడులు జరిగితే తాము స్పందించేవారమని అన్నారు. ఎక్కడో, ఎవరిపైనో ఐటీ దాడులు జరిగితే తమను స్పందించాలని కోరడమేంటని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు.

కవాతు అందుకే ప్రభుత్వంలో జవాబుదారీతనం కోసమే ధవళేశ్వరం కవాతు నిర్వహిస్తున్నట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు నిలబెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన ఏపీకి మరిన్ని సమస్యలను తెచ్చి పెట్టిందన్నారు. రాష్ట్ర, దేశ శ్రేయస్సు కోరే వారిని తమ పార్టీలో చేర్చుకుంటామని చెప్పారు. విభజన తర్వాత భయమేసింది విభజన తర్వాత భయమేసింది రాష్ట్ర విభజన తర్వాత ఏం జరుగుతుందోనని భయమేసిందని అన్నారు. ఎవరో చేసిన తప్పునకు సామాన్య ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. బీజేపీ, టీడీపీ నుంచి ఏమీ ఆశించకుండానే ఎన్నికల్లో వారికి మద్దతు తెలిపినట్లు చెప్పారు.

హోదాపై ఎప్పుడూ చర్చించలేదు ప్రత్యేక హోదా గురించి తమతో సీఎం చంద్రబాబు ఎప్పుడూ చర్చించలేదని పవన్ కళ్యాణ్ చెప్పారు. అఖిలపక్షంతో హోదాపై సీఎం చంద్రబాబు చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. హోదా కోసం తొలి నుంచి పోరాటం చేస్తున్నది జనసేననే అని తెలిపారు. ప్రతి సభలోనూ హోదా డిమాండ్ చేశామని అన్నారు. మోడీ ఏమైనా చుట్టమా? మోడీ ఏమైనా చుట్టమా? చంద్రబాబు అనుభవం, తోడ్పాటు రాష్ట్రానికి తోడ్పాటునందిస్తునుకుంటే.. ఇప్పుడు మాటమార్చి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోడీని వెనకేసుకురావాల్సిన అవసరం తనకు లేదని, ఆయన నాకేమైనా బంధువా? అని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. తన కుటుంభ్యులనే కాదని వచ్చానని చెప్పారు.

## మంచిరోజులు మళ్లీ వస్తాయి

చేయడం లేదని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ వైఎస్ జగన్‌కు వినతిపత్రం సమర్పించారు. అలాగే సాక్షరభారత్ కోఆర్డినేటర్లు కూడా తమ సమస్యల్ని వైఎస్ జగన్ ముందుంచారు. ప్రభుత్వం ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తమను ఉద్యోగాల నుంచి తొలగించారని జగన్‌కు చెప్పుకున్నారు. పెండింగ్ జీతాలు కూడా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఎన్నిసార్లు ధర్నాలు, ఆందోళనలు చేసినా ప్రభుత్వం హామీ ఇవ్వడం తప్ప ఫలితం లేకుండా పోయిందని సాక్షర భారత్ కోఆర్డినేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని అర్హతలున్నా ప్రస్తుత ప్రభుత్వంలో ఫించన్లు రావడం లేదని, కేవలం రాజకీయ కారణాల వల్ల తమకు ఫించన్లు రాకుండా చేస్తున్నారని వృద్ధులు, వికలాంగులు ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తమకు పింఛన్లు సక్రమంగా వచ్చేవని, ఆ మంచి రోజులు మళ్లీ రావాలని కోరుకుంటున్నట్లు వైఎస్ జగన్‌ని కలిసి చెప్పారు.

గజపతినగరం: ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నాయకుడు, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర 284వ రోజు శనివారం ఉదయం విజయనగరం జిల్లా గజపతినగరం శివారు నుంచి ప్రారంభమైంది. ఆయన వెంట నడిచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జననేత పాదయాత్ర సాగిస్తున్నారు. అడుగడునా సమస్యలు తెలుసుకుంటూ వైఎస్ జగన్ ముందుకు కదులుతున్నారు. వైఎస్ జగన్ రాకతో పాదయాత్ర సాగుతున్న మార్గంలో పండుగ వాతావరణం నెలకొంది. గజపతినగరం నియోజకవర్గంలోని మధుపాడు, భూదేవీపేట క్రాస్, మరుపల్లి, కొత్తరోడ్డు జంక్షన్, గుడివాడ క్రాస్, మానాపురం, మానాపురం సంత మీదుగా కోమటిపల్లి వరకు ఈ రోజు పాదయాత్ర సాగనుంది.

## మంచిరోజులు మళ్లీ వస్తాయి

ట్విటర్ ద్వారా పిలుపునిచ్చారు. కాగా, రఫేల్ ఒప్పందంలో మోదీ.. ఓ ప్రయివేటు సంస్థకు లాభాలు కలిగేలా వ్యవహరించారని రాహుల్ విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. భారత ప్రభుత్వ ఇష్ట ప్రకారమే తాము భారత్‌లోని ఓ సంస్థను భాగస్వామిగా చేర్చుకున్నామని డసో తెలిపినట్లు ఇటీవల ఫ్రాన్స్ మీడియాలో వచ్చిన వార్తల నేపథ్యంలో రాహుల్ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ ఒప్పందంలో హెచ్ఏఎల్‌ను భాగస్వామి చేయకపోవడం వల్ల ఆ యుద్ధ విమానాల తయారీ సాంకేతికతను అందింపుచ్చుకోలేకపోతున్నామని, అంతేగాక దేశంలోని వేలాది టెక్నీషియన్లకు కొత్త ఉద్యోగాలు రాకుండా పోయాయని ఆయన అంటున్నారు. భాజపా మాత్రం రాహుల్ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టే ప్రయత్నం చేస్తోంది. ఆయన అన్నీ అసత్యాలే చెబుతున్నారని ఆరోపిస్తోంది.

# తుపాను బాధితులను ఆదుకోండి

నీటిసరఫరా శాఖకు రూ.100 కోట్లు, జలవనరుల శాఖకు రూ.100 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సహాయకచర్యలను వేగవంతం చేసిందని.. కేంద్రం కూడా ముందుకు వచ్చి ఉదారంగా సాయం అందించాలని కోరారు.

తిత్లీ తుపానుతో భారీగా నష్టపోయిన శ్రీకాకుళం జిల్లాకు మంత్రులు, తెదేపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల జీతం విరాళంగా ప్రకటించారు. అతలాకుతమైన శ్రీకాకుళం జిల్లాను ఆదుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఆ పార్టీ నేత పయ్యావుల కేశవ్ అన్నారు.

### కడప స్టీల్ ప్లాంట్‌పై వారంలో ప్రకటన కేంద్రమంత్రిని కలిసిన టీడీపీ ఎంపీలు

అనంతరం ఎంపీలు తెలిపారు. వారం రోజుల్లో లేఖ వారం రోజుల్లో లేఖ ఉక్కు కర్మాగారంపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని చెప్పారు. వారం రోజుల్లో కేంద్రం తరపున లేఖ విడుదల చేస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్లు చెప్పారు. కేంద్రమంత్రికి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు ఇచ్చామని సుజనా చౌదరి తెలిపారు. భూమి, విద్యుత్, నీరు, మౌలిక సదుపాయాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రికి తెలిపినట్లు చెప్పారు. జీవీఎల్‌పై ఎంపీల ఫైర్ జీవీఎల్‌పై ఎంపీల ఫైర్ కాగా, రాజకీయ కారణాలతోనే కడప స్టీల్ ప్లాంటుపై కేంద్రం తాత్సారం చేస్తుందని ఎంపీ టీజీ వెంకటేష్ ఆరోపించారు. ఏపీలో ఆధార్ కార్డులేని బీజేపీ ఎంపీ జీవీఎల్‌కు ఏం అవగాహన ఉందని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏపీలో విషయాల్లో జీవీఎల్ జోక్యం చేసుకోకపోవడమే ఉత్తమమని అన్నారు. ఐటీ దాడులు కక్షపూరితంగానే జరుగుతున్నాయని ఆరోపించారు.

# జాతీయ వస్త్ర ప్రదర్శన ప్రారంభం



బరగఢ్ : దసరా సందర్భంగా బరగఢ్‌లో జాతీయ వస్త్ర ప్రదర్శన ప్రారంభించింది. చేనేతశాఖ మంత్రి స్నేహంగిని చురియా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రదర్శన ప్రారంభించారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వస్త్ర వ్యాపా రులు వచ్చారు. ఈ నెల 20వరకు ప్రదర్శన కొన సాగుతుంది. బరగఢ్ ఎమ్మెల్యే దేబేష్ ఆచార్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉపఎన్నికల్ని తిరస్కరించాలి: ఆప్

బెంగళూరు : లోక్‌సభకు నిండా ఆరునెలలు కూడా సమయం లేని తరుణంలో రాష్ట్రంలో మూడు స్థానాలకు నిర్వహిస్తున్న ఉప ఎన్నికల్ని వివిధ రాజకీయ పార్టీలు, ఓటర్లు తిరస్కరిం చాలని ఆమ్‌ఆద్మీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగదీశ్ పిలుపునిచ్చారు. ఇక్కడ ఏర్పాటైన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు.ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారు ఆయా క్షేత్రాలకు ఏం సాధిస్తారని ప్రశ్నించారు. చట్ట ప్రకారం మూడు స్థానాలకు ఉప ఎన్నికల తేదీ ప్రకటించడం మంచిదే కాని,

వాస్తవంగా ఆ ఉప ఎన్నికలు అనవసర మన్నారు. ఉప ఎన్నికల వల్ల ప్రజాధనం వృథా తప్ప వేరే ప్రయోజనం ఉండదన్నారు. ఎన్నికల చట్టంలో కొన్ని సవరణలు అవసరమని అభి ప్రాయపడ్డారు.



# నవరత్నాలుతో రాష్ట్రాభివృద్ధి

## రావాలి జగన్.. కావాలి జగన్,,

సింహాచలంః 'నవరత్నాలు' ప్రజలకందజేసిన నాడు రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వైఎస్ఆర్ సీపీ నేత వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం 7వ రోజు స్థానిక 3వ వార్డులో సింహగిరి కాలనీ ఆంజనేయస్వామి గుడి దగ్గర ప్రారంభమైన నవరత్నాలు కార్యక్రమం గూర్చి వాడవాడలా వంశీకృష్ణ శీనివాస్ ప్రజలకు వివరిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ జగన్ అధికారంలోక రాగానే ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.



## ఆప్కో చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

### 30 శాతం రాయితీ తో వస్త్రాల అమ్మకం



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ కో ఆపరేటివ్ సంస్థ ఆప్కో చేనేత వస్త్ర ప్రదర్శన శనివారం డైమండ్ పార్క్ దరి ఏ పి కో ఆపరేటివ్ ఎంప్లాయిస్ ఎన్జిఓ హోమ్ లో ప్రారంభమైంది. జిల్లా టూరిజం అధికారి ఆర్ అన్నపూర్ణా దేవి ముఖ్య అతిథి గా హాజరై ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించారు. చేనేత కార్మికులను ప్రోత్సహించడానికి ఈ తరహా ప్రదర్శనలలో వచ్చి మహిళలు నగర వాసులు వస్త్రాలు కొనుగోలు చేయాలనీ కోరారు. ఆప్కో చేనేత వస్త్రాలకు ప్రజలలో మంచి ఆదరణ ఉందని 30 శాతం రాయితీతో ఈ వస్త్రాలు కొనుగోలు చేసే అవకాశం ఈ ప్రదర్శనలో కల్పించడం ఆనంద దాయకం అన్నారు. విజయదశమి నుంచి సంక్రాంతి వరకు వరుసగా వచ్చే పండుగలు దృష్టిలో ఉంచుకొని ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసినట్టు ఆప్కో డైరెక్టర్లు మొండెం సత్యనారాయణ, బొమ్మన వెంకట రమణ తెలిపారు. ఈ ఏడాది 50 లక్షలు వ్యాపారం ఈ పండుగ సీజన్లో చేయాలనీ లక్ష్యంతో ఉన్నట్టు వారు తిలిపారు. జనవరి నెలాఖరు వరకు ఈ పారదర్సన కొనసాగుతుందని ఎగ్జిబిషన్ ఇన్ ఛార్జ్ మేనేజర్ బి విశ్వేశ్వర రావు చెప్పారు. ఈ ప్రదర్శనలో మగ్గం పై నేసిన పోచంపల్లి, ఇక్కత్ పట్టు, ఉప్పాడ, కాటన్, వెంకట గిరి, మంగళ గిరి జరీ చీరలు, డ్రెస్ మెటీరియల్స్, పంచెలు, షర్ట్ ఇంగ్స్, రెడీమెడ్ చొక్కాలు, కార్పెట్లు వంటివి లభిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమం లో డివిజనల్ మార్కెటింగ్ అధికారి టి జగదీశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన మేనిఫెస్టో

# కరపత్రాల పంపిణీ

**అల్లూరి సీతారామ రాజు నగర్‌లో జనసేన జన బాట**



కంచరపాలెంః స్థానిక జీవీఎంసీ పలు వార్డుల్లో శనివారం జనసేన జన బాట కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమం ఉత్తర నియోజకవర్గం జనసేన నాయకుడు బొడ్డేపల్లి రఘు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డుల్లో ఆయా ప్రాంతాలను సందర్శించారు .ఈ మేరకు జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను, ఆయా కర పత్రాలను ఇచ్చి పలు ప్రాంతాలలో అందరికీ అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ జనం మెచ్చే విధంగా జనసేన మేనిపెస్టో రూపొందించి ఆయా ప్రజా ఆమోదం కోసం అందరికీ చేరవేసినట్లు పేర్కొన్నారు. జనసేన కార్యక్రమాలకు ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తోందన్నారు .అదే విధంగా ఇటీవలే రద్దు అయిన ఓట్లను ,ఓటరు లిస్టును ఆయన పునః పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, మహిళలు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



**దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవములలో పాల్గొన్న కె.కె.రాజు**

**శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవములు సందర్భంగా పంజాబ్ హోటల్ దగ్గర ఉన్న దుర్గా దేవికి పూజలు నిర్వహించారు ఈ పూజకు ముఖ్య అతిథులు, వైఎస్ఆర్ సీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కే కే రాజు గారు, యూత్ ప్రెసిడెంట్ నంబలఈశ్వరరావు, మరియు వైఎస్ ఆర్ సి పి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.**

# ఆకట్టుకున్న అన్నమాచార్య సంకీర్తన గానం

విశాఖపట్నం : అన్నమయ్య పదకోకిల పద్మశ్రీ డాక్టర్ శోభారాజ్ స్థాపించిన అన్నమాచార్య భావనా వాహిని విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో రామ్‌నగర్ మెయిన్ రోడ్డులో గల శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో నిర్వహించిన అన్నమాచార్య సంకీర్తన అందరినీ ఆకట్టుకుంది. టిటిడి ఆస్థాన గాయని జె.మాధవి కృష్ణ శిష్యబృందం కుమారి వంకాయల శిల్పిత, కుమారి నిశిత, కుమారి నహరి, కుమారి లాశ్య, కుమారి భూమిక, కుమారి ఇంద్రజ, చిరంజీవి సంతోష్, చిరంజీవి ప్రణీత్ అన్నమాచార్య సంకీర్తనలు గానం చేసి సభికుల మన్ననలను పొందారు. పై సంకీర్తన కార్యక్రమానికి మృదంగంపై మణికంఠ, హార్మోనియంపై రాజేష్, తాళంపై ఎం. వెంకటరాజశేఖర్లు వాద్య సహకారం అందించారు. ఎ.అన్నపూర్ణ నేతృత్వంలో సామూహికంగా శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణ జరిగింది.

ఈ కార్యక్రమంలో సంస్థ కో-ఆర్డినేటర్ ఎ.పి.ఎస్.మూర్తి, ప్రోగ్రాం కన్వీనర్ ఎం.వి.రాజశేఖర్, కో- కన్వీనర్స్ ఆచార్య ఆర్.మురళీకృష్ణ, జి. ఉదయభాస్కరరావు, ఎ.అన్నపూర్ణ, శ్రీ రాఘవేంద్ర స్వామి వారి మఠం మేనేజర్ కె.పవన్ కుమార్ ఆచార్య, విశాఖ నగరానికి చెందిన ప్రముఖులు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసినవారందరికీ తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

# ప్రతిభా అవార్డుకు ఆర్.ఈ.సి.ఎస్ విద్యార్థులు



అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రతిభ అవార్డులకు అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంఘం నేతృత్వంలో నడుపబడుచున్న రాజీవ్‌గాంధి ఆర్ఈసిఎస్ పాలిటెక్నిక్ విద్యార్థులు నలుగురు గణనీయంగా ఎంపికయ్యారు. 2015-2018 బ్యాచ్‌కు చెందిన బి. గణేష్ ఈఈఈ అను విద్యార్థి 97.7 శాతం, మళ్ల చరణ్‌తేజ 97.04 శాతం ఈఈఈ రొంగలి మణికంఠ సివిల్ 95.32, జి. పోలమాంబ దేవి ఈఈఈ 96.16 మార్కులతో ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు. ఈ నలుగురు విద్యార్థులు ఈనెల 15వ తేదీన ఒంగోలులో జరుగు ప్రోత్సాహ బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొంటారని, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చేతులుమీదుగా ఈ అవార్డులను స్వీకరిస్తారని, కాలేజీ ప్రిన్సిపల్ డి. ఉమాశంకర్ తెలిపారు. ఈ అవార్డుకు ఎంపికైన నలుగురు విద్యార్థులను ఉద్దేశించి, జిల్లాలో ఒకే పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులకు ప్రతిభా అవార్డు రావడం ఆనందదాయకంగా ఉందని ఆర్ఈసిఎస్ ఎండీ డి. శ్రీనివాసరాజు అద్యాపక బృందం, ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు తినిపించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఈసిఎస్ ఎఓ జానకిరావు, డిపిఈ కనకారావు, పరదేశినాయుడు, వైస్ ప్రిన్సిపల్ కె. శివ, ఎస్ఎఎస్ గణేష్, బి. కీర్తిశ్రీ, డి. రమణకుమారి, ఆఫీస్ సూపరిడెంటెంట్ కె. శివరామ్, అద్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఎమ్మెల్యే కప్

# క్రికెట్ టోర్నమెంట్



అనకాపల్లి ... పట్టణంలో ఎన్టీఆర్ స్టేడియంలో విజయ దసమి సందర్భంగా ఏర్పాటు చేసిన, ఎమ్మెల్యే కప్ ఉత్తరాంధ్ర క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. ఎన్టీఆర్ స్టేడియం క్రికెట్ ప్లేయర్స్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను విశాఖఅర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర ప్రారంభించారు. పెద్ద ఎత్తున క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## వ్యాపారులకు వ్యతిరేకంగా మావోల వాల్ పోస్టర్లు

కొయ్యూరు : ఆదివాసీ గిరిజనులు పండించే పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకపోగా తూకంలో మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులపై ఉద్యమించాలంటూ మావోయిస్టు గాలికొండ ఏరియా కమిటీ పేరిట పలకజీడిలో వాల్‌పోస్టర్లు వెలిశాయి. యు.చీడిపాలెం శివారు పలకజీడి గ్రామ సమీపంలోని వారపు సంతలో మావోయిస్టులు పేరిట వాల్‌పోస్టర్లు అంటించారు. తూకంలో తేడాలతో పాటు ధర విషయంలో కూడా మోసానికి పాల్పడుతున్నారని, వారిపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అలాగే కొందరు మాజీ మావోలు హోంగార్డులకు చలామణి అవుతూ మావోయిస్టు ఉద్యమాన్ని దెబ్బతీస్తున్నారని, వారిని శిక్షించాలని పేర్కొన్నారు. వారపు సంతలో వాల్‌పోస్టర్లు వెలియడంతో వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

## 11 మంది పేకాటరాయుళ్లు అరెస్టు

గొలుగొండ : మండలంలోని సిహెచ్.ఎర్రవరం సమీపంలో పేకాట ఆడుతున్న 11 మందిని పోలీసులు అదుపులో తీసుకున్నామని గొలుగొండ ఎస్సై పి.ఉమామహేశ్వరరావు తెలిపారు. ఎర్రవరం సమీపంలో తోటల్లో పేకాట ఆడుతున్న సమాచారంతో సిబ్బందితో కలిసి దాడి చేసి 11 మంది వ్యక్తులను 12 బైకులను పట్టుకున్నట్లు చెప్పారు. వీరి వద్ద నుండి 31,150 నగదు, సెల్‌ఫోన్లు, వ్యక్తులను స్టేషన్‌కు తరలించామని వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో సోమవారం హాజరు పరుస్తామన్నారు. పట్టుబడిన వారు దారకొండ బాలరాజు, శ్రీనివాస్, గిరికపాటి శివరామకృష్ణ, నడిగట్ల అప్పారావు, ఎస్‌కె.ఇస్మాయిల్, గాడి ఎరకన్న, చందా వీరవరహాలబాబు, మందా చంటి, అల్లులోవరాజు, సన్నిబాబు, దేవత సర్వేశ్వరరావు ఉన్నారు. సొంత పూచీకత్తుపై ఇంటికి పంపి సోమవారం కోర్టుకు హాజరు కావాలని ఎస్సై ఆదేశించారు.



పాతపట్నం నియోజకవర్గం లో హిరమండలం మండలం , వంశధార నిర్వసితులు శంకలి, పాత హిరమండలం గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో వారికి ఉండటానికి తినటానికీ ఆహారం లేక అవస్థలు పడుతున్నారు ఆ గ్రామాల్లో పర్యటించి న ప్రముఖ సామాజిక వేత్త మామిడి. గోవిందరావు యువ సేన సభ్యులు వారికి తెనడానికి సుమారుగా1500 మంది ప్రజలు కి ఆహారాన్నీ అందించిన ప్రముఖ సామాజిక వేత్త మామిడి. గోవిందరావు. ఈ కార్యక్రమంలో యువ సేన సభ్యులు సాయి, దాము, చిన్న సాయి, చిన్న మరియు MGR అభిమానులు పాల్గొన్నారు.

# విపత్తుల నష్టనివారణకు కృషి చేయాలి : నిపుణులు



విశాఖపట్నం : విపత్తుల నివారణ మానవుని చేతిలో లేనప్పటికీ, వాటివలన కలిగే నష్టాన్ని కొంతవరకు తగ్గించుకోవడం సాధ్యమేనని ఐక్యరాజ్యసమితి అభివృద్ధి పథకం కు చెందిన అధికారి శ్రీనివాస రాజమణి అన్నారు. శనివారం నాడు అంతర్జాతీయ విపత్తు నష్టాల నివారణ దినోత్సవం సందర్భంగా ఆరిలోవలోని స్కిల్ డెవలప్‌ మెంట్ ఇన్స్టిట్యూట్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా యువ సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో ధరణి ఎంజీవో కార్యదర్శి హరి వెంకట నారాయణ, పెట్రోలియం కన్సర్వేషన్ అండ్ రిసెర్చ్ అసోషియేషన్ సహ నిర్దేశకుడు వాన శ్రీనివాస్ ప్రసంగించారు. మానవ తప్పిదాల వలన గాని, సహజంగా ఏర్పడే పరిణామాల వలన గాని విపత్తులు సంభవించినప్పటికీ, ఆధునిక శాస్త్ర పరిజ్ఞానాన్ని వాడుకుని, విపత్తుకు ముందు, తర్వాత త్వరిత రీతిన జాగ్రత్తలు, పునరావాసం కల్పించుకోవడం కోసం ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలుచేస్తున్నట్లు వక్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా, ఇన్స్టిట్యూట్ విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించి, ధృవ పత్రాలు, బహుమతులు అందజేశారు. సహాయ అధికారి నూకరాజు మాట్లాడుతూ, ఇలాంటి సమాజహిత కార్యక్రమాలకు యువత మార్గ నిర్దేశం చేయాలని ఆకాంక్షించారు.

## శ్రీక్షేత్రమ్‌లో ప్రత్యేక హోమాలు

విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శనకేంద్రం శ్రీక్షేత్రమ్‌లో శనివారం ఉదయం ప్రత్యేక హోమాలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంతానం కోసం ప్రత్యేకంగా వైనతేయ (గరుడ) హోమం గావించారు. శ్రీ వైష్ణవ సాంప్రదాయం ప్రకారం వేదమంత్రాల నడుమ దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనరసింహాచార్యులు, చామర్తి వేణుగోపాలచార్యులు, రమేష్ ఆచార్యులు వైనతేయుని ఆవాహనం గావించి, శాస్త్రోక్తంగా హోమాన్ని చేసి ప్రసాదాన్ని వితరణ గావించారు. ఈ ఉత్సవంలో ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ, ప్రకాష్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన ప్రమాదం



కంచరపాలెంః జీవీఎంసీ 40వ వార్డు పరిధి పంజాబ్ హోటల్ కూడలి జాతీయ రహదారిపై శనివారం ఉదయం కారును అటుగా వస్తున్న తరస్ లారీ బలంగా ఢీ కొట్టింది . దీంతో కారు వెనుక భాగం పూర్తిగా దెబ్బతింది . అదృష్టవశాత్తు కారులో ఉన్న వారికి ఎటువంటి హానీ కలగక పావడంతో అంతా ఉపిరి పీల్చుకున్నారు . విషయం తెలుసుకున్న ఎయిర్ పోర్ట్ జోన్ ఎస్ .ఐ జే .శ్రీనివాస్ ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు . ప్రమాదానికి సంబంధించిన వివరాలు సేకరించి, ప్రమాదానికి కారణమైన లారీని స్టేషనుకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు .

## ముంపునకు గురైన పంటపొలాలు

# కేంద్ర మాజీ మంత్రి పరిశీలన



విశాఖపట్నం : కేంద్ర మాజీమంత్రి డా..కిల్లి. కృపారాణి ఇటీవల టిట్లీ తుపానుకి అతలాకుతలమైన శ్రీకాకుళం జిల్లా టెక్కలి డివిజన్ పరిధిలో ,సంతబొమ్మాలి మండలములో భారీగా నష్టపోయిన బాధిత ప్రాంతాల్లో ప్రజలను పరామర్శించి ముంపునకు గురైన పంటపొలాలు, ధ్వంసమైన రహదారులు పూర్తిగా ధ్వంసమైన విద్యుత్తు వ్యవస్థను పరిశీలించి అనంతరం కె.కొత్తూరు, చాలిపల్లి, తాళ్లవలస, రెయ్యిపేట, ఎస్.సి కాలనీ తదితర గ్రామాల భాదితులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సంబంధించిన తక్షణ సహాయం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ,సంబంధించిన శాఖా అధికారులు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు, అలాగే రెయ్యిపేట, తాళ్లవలస ఎస్.సి కాలనీకి మంచినీటి పేకెట్స్ ,మందులు పంపించడం జరిగింది, ఈ ముంపు ప్రాంతాల పర్యటనలో రాష్ట్ర పి.సి.సి. ప్రధాన కార్యదర్శి డా.కిల్లి.రామ్మోహనరావు, మక్కా. శంకరరెడ్డి, పంగ రమేష్, బొంగు. బైరగి, మాజీ సర్పంచ్ ,రామూర్తి మాస్టర్, మాజీ సర్పంచ్ కురుమాన. క్రిష్ణరావు, పి.ఆనంద్, లక్ష్మిపతి, పలువురు నేతలు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### బిజేపీ ఆత్మవిమర్శ చేసుకోవాలి

ప్రజలకు తాను చేసిందేదో ప్రచారం చేసుకొని తిరుగడం ఉత్తమ రాజకీయ పార్టీ లక్షణం. కానీ ప్రజల గురించి ఆవగింజంత కూడా పట్టించుకోకుండా, ఎన్నికలు రాగానే ఇతర పార్టీలపై దుమ్మెత్తి పోయడం ద్వారా ఓట్లు పొందాలనుకోవడం దిగజారుడు రాజకీయం. కేంద్రంలో అధికారం నెరుపుతున్న జాతీయపార్టీ బీజేపీ కూడా అధికారంలో ఉన్న నాలుగేండ్లూ నాలుగు మంచి పనులు చేయడానికి బదులు బురదజల్లే రాజకీయాలకు పాల్పడటం విచారకరం. బీజేపీ ఇప్పటికే రెండు సభలు నిర్వహించింది. ఒకటి మహబూబ్‌నగర్‌లో అయితే మరొకటి ఇటీవల కరీంనగర్‌లో. ప్రజలకు ఏమి చెప్పాలని ఈ సభలు నిర్వహించారో అర్థం కాని విషయం. కొంచెం అటూ ఇటుగా అసెంబ్లీకి, లోక్‌సభకు ఎన్నికలు వస్తాయనేది తెలిసిందే.

తాము ప్రజల ముందుకువెళితే, ఏదో ఒకటి చెప్పుకోవలసి వస్తుందనే కనీస స్పృహ కూడా ఆ పార్టీ నాయకత్వానికి ఉన్నదా అనే ఆశ్చర్యం కలుగుతున్నది. తెలంగాణ కొత్త రాష్ట్రంగా అనేక విభజన సమస్యలు ఎదుర్కొంటున్నది. అరువై ఏండ్లుగా తీవ్ర అణిచివేతకు గురైంది. ఈ నేపథ్యంలో తెలంగాణకు ఏమి చేయాలనేది కేంద్రంలోని అధికార పార్టీకి తెలువదా? ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా కలుసుకొని కూడా కేంద్రానికి విభజన హామీలను, సమస్యలను వివరించారు. అయినా పట్టించుకోలేదు. రాష్ట్రంలో బీజేపీ శాఖ కూడా ఉన్నది. వారుకూడా ఎన్నికల్లో పోటీచేస్తారు. ఈ విషయాలన్నీ తెలిసి కూడా బీజేపీ నాయకత్వం తెలంగాణ గురించి నాలుగేండ్లు అత్యంత బాధ్యతా రహితంగా వ్యవహరించింది. ఎన్నికలముందు ఏవో కొన్ని సభలు పెట్టి గాయిగాయి చేసి ఓట్లు తెచ్చుకుందా మనుకోవడం ప్రజల విజ్ఞత పట్ల అల్పదృష్టిని ప్రదర్శించడమే.

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చీరాగానే తెలంగాణకు చేసిన మొదటి అన్యాయం ఏడు మండలాలను ఏపీలో కలుపడం. తెలంగాణ రాష్ట్రాన్ని కనీసం సంప్రదించాలని, మాటమాత్రంగానైనా చెప్పాలనే ఔచిత్యాన్ని కూడా పాటించలేదు. ఈ ఒక్క చర్య చాలు బీజేపీ పక్షపాతబుద్ధిని తెలుసుకోవడానికి. తెలంగాణపై ప్రేమ ఉంటే ఆ తర్వాత నాలుగేండ్ల కాలంలో మన మండలాలను మనకు అప్పగించవచ్చు. కానీ తెలంగాణ ఎంత కోరినా పట్టించుకోలేదు. ఆ ఏడు మండలాలతో పాటు సీలేరు విద్యుత్ కేంద్రం కూడా తెలంగాణకు లేకుండా పోయింది. ఏపీ నాయకులు తమ సహజ ధోరణిలో తెలంగాణను బాధించడమే పనిగా పెట్టుకున్నారు. విభజన చట్టం ప్రకారం విద్యుత్ ఇవ్వకుండా వేధించారు. హైకోర్టును విభజించకుండా అనేకవిధాల ఇబ్బందులు పెడుతున్నారు.

. అరువై ఏండ్లలో తెలంగాణకు నీటి కేటాయింపులో ఎంత అన్యాయం జరిగిందో బీజేపీ పెద్దలకు తెలువదా? తెలుసుకోవలసిన అవసరం కేంద్రానికి లేదా? సంస్థల విభజన, ఉద్యోగుల కేటాయింపులోనూ తెలంగాణ బాధను అర్థం చేసుకున్నామని, ఆదుకుంటామని మాట మాత్రంగానైనా బీజేపీ నాయకులు చెప్పారా? రాష్ట్రంలోని బీజేపీ నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించి రాష్ట్రాన్ని ఆదుకున్నారా? తెలంగాణకు ఏ మేలూ చేయకుండా ఇప్పుడు ఎవరి ప్రయోజనాల కోసమని పాకులాడుతున్నట్టు? తెలంగాణకు ఏమీ చేయలేకపోయామం టూ అంగీకరించే నిజాయితీ ప్రదర్శించినా బాగుండేది.

విభజన సమయంలో ఏపీ బాధల పట్ల కన్నీరు కార్చారే తప్ప, తెలంగాణ కోసం ఒక్క హామీ కోరలేదు. అరువై ఏండ్లుగా కాంగ్రెస్ నాయకత్వం తెలంగాణ వ్యతిరేక వైఖరినే అనుసరించింది. అనేక సందర్భాల్లో తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న అంశాలను ఆమోదించింది. తెలంగాణ అనుకూల చర్యలను పక్కన పెట్టింది. ఇప్పుడు బీజేపీ కూడా అదే బాటలో నడుస్తున్నది. హైదరాబాద్‌లో ఐటీఐఆర్ ప్రాజెక్టు వస్తే, నాలుగు వేల కోట్ల నిధులతో ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అరువై ఏండ్ల వివక్షకు గురైన సమాజానికి కొంత ఊరట లభిస్తుంది. కానీ యూపీఏ ప్రభుత్వం ఆమోదించిన ఈ ప్రాజెక్టును బీజేపీ చాపకిందకు నెట్టింది. బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ మొదలైనవన్నీ పక్కనపెట్టింది. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి ఆదర్శ పథకాలకు నిధులిచ్చి ఆదుకోవచ్చు కదా! కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం నెత్తిన పెట్టుకొని మోస్తుంటే, కనీసం ఆదుకోవాలన్న స్పృహ కూడా లేదాయె! నాలుగేండ్లుగా పట్టని తెలంగాణ ఎన్నికల సమయంలోనే గుర్తుకు వస్తున్నదా? తెలంగాణ అంటే ఓట్లు మాత్రమేనా? తెలంగాణలో బహిరంగసభలు పెట్టుకునే ముందు తమకు ఓట్లు అడిగే అర్హత ఉన్నదా అనేది బీజేపీ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలె.

# ధైర్యలక్ష్మిగా కనకమహాలక్ష్మి తల్లి



బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారిని ధైర్మలక్ష్మిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. శనివారం కలువపూలతో అమ్మవారిని అలంకరించి, శ్రీచక్ర నవావరణార్చన గావించడం జరిగింది. ఈ అలంకరణకు దాతలు నూతన్ కుమార్, మౌనిక దంపతులు, సన్యాసి నాయుడు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహ ణాధికారి వి. రాంబాబు, యస్. సూర్యకుమారి, మరియు సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన జి. ఇంద్రాణి రెడ్డి, నాట్యదీపిక కూచిపూడి డాన్స్ అకాడమీ వారు నిర్వహించిన కూచిపూడి వన్‌టౌన్: శరన్నవరాత్రులలో భాగంగా స్థానిక భక్తులను ఎంతగానో అలరించింది.

# ముగురమ్మల మూలపుటమ్మ రాజరాజేశ్వరి అమ్మవారు



విశాఖపట్నం: నవరాత్రుల్లో దుర్గాదేవిని పూజిస్తే జన్మజన్మల పాపాలు, బాధలు దూరం అవుతాయని నమ్మకం. దేవీ భాగవతంలో పరాశక్తికి త్రిమూర్తుల కంటే అధిక ప్రాధాన్యత ఇచ్చారు. పరమేశ్వరి, పార్వతి, గాయత్రి, మహాకాళి, మహాలక్ష్మీ, మహా సరస్వతి, కనకదుర్గ, లలిత, రాజరాజేశ్వరి.. ఇలా ఏ పేరుతో పిలిచినా ఆయా రూపాల్లో ఉండే పరాశక్తి ఒక్కటే. శక్తిని ఆరాధించేందుకు మహర్షులు నిర్ణయించిన కాలం ఆశ్వయుజం. ఈ మాసంలో జగన్మాత ఉపాసనకు నిర్వహించే కార్యక్రమాలే శరన్నవరాత్రులుగా ప్రాచుర్యం పొందాయని షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు పేర్కొన్నారు. శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారిని 4వ రోజు రాజరాజేశ్వరి అమ్మవారిగా తలచి విశేషంగా పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీ శారదా పీఠ ప్రాంగణంలో శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా తొలుత గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచన కార్యక్రమాలతో ప్రారంభించి అనంతరం అమ్మకు చండీహోమం, శ్రీచక్రార్చన వైభవోపేతంగా పండితులు నిర్వహించారు. సాయంత్రం మహిళలందరూ సామూహిక కుంకుమ పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సువాసినీ పూజ కూడా నిర్వహించారు. స్వామి వారు అమ్మవారికి ఏకాదశ హారతులు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఇక్కడ 15వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం మరియు విద్యార్థినీ విద్యార్థులచే సరస్వతీ పూజ నిర్వహించబడునని శ్రీచరణులు తెలిపారు.

# తిత్లీని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**పోలాకి శ్రీనివాసరావు**



విశాఖపట్నం: తిత్లీ తుఫాన్ ను జాతీయ విపత్తుగా ప్రకటిం చాలని విద్యు త్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రలో 2014లో సంభవించిన హుధుద్ తుపాన్ ను మరిచి పోక ముందే తిత్లీ రూపములో శ్రీకాకుళం , విజయనగరం జిల్లాలను అతలాకుతలం చేసి 3,000 కోట్ల రూపాయల మేరకు ఆస్తి నష్టము కలుగజేసింది. దీనితో వెనుకబడిన జిల్లా అయినా శ్రీకాకుళము మరియు విజయనగరం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని, అన్ని వర్గాలు ప్రజలు ముందుకు వచ్చి సహాయక కార్యక్రమాలలో పాల్గొనవలసినదిగా, ఇటీవల కేరళలో సంభవించిన తుపాన్‌కు జరిగిన నష్టానికి ఏవిధంగా సహాయక కార్యక్రమాలలో ముందుకు వచ్చారో, అదే విధంగా ఇక్కడ సహాయక కార్యక్రమాల్లో పాల్గొనవలసినదిగా స్వచ్ఛంద సంఘాలను, ఉద్యోగుల సంఘాలను, సినీ వర్గాలను , పరిశ్రమ వర్గాలను కోరారు. అదే విధముగా కేంద్ర ప్రభుత్వం తక్షణ సహాయంగా వెయ్యి కోట్ల రూపాయలను విడుదల చేయాలనీ కోరారు. వరుసగా సంభవిస్తన్న తుపానుల వల్ల శ్రీకాకుళం జిల్లా ఎక్కువ నష్టపోతోంది.

అదేవిధముగా ప్రజల జీవన స్థితిగతులు చాలా దుర్బలముగా మారుతున్నాయని విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పోలాకి శ్రీనివాసరావు వాపోయారు.

## సమయం కవి

### 'విద్యే స్వావలంబనకు మూలం'

విద్య అనేది మనిషి వికాసానికి చాలా అవసరం. మనిషి వ్యక్తిత్వానికి విద్యే ఆయువుపట్టు. విద్య వలన మనిషికి కీర్తి ప్రతిష్ఠలు, ధనము ఇతర గౌరవములు లభిస్తాయి. విద్యావంతుడు సర్వ కార్యాలనూ సఫలీకృతం చేసుకోగలడు. విద్వాంసులను, పండితులను అధికారులూ, నాయకులూ గౌరవిస్తారు. అనేక ప్రజా సమస్యలకు వారి సలహాలు, సూచనలను తీసుకుంటారు. పూర్వం రాజులు పండితులను ఘనంగా సన్మానించేవారు. విద్య ఎవరూ దోచుకోలేని ధనము. మనకు వచ్చిన విద్యను ఎంతమందికి పంచినా అది తరగదు. విద్యాభివృద్ధి వల్లనే మానవుడు అనేకమైన వస్తువులను తయారుచేసి తన జీవితాన్ని సుఖమయం చేసుకోగలిగాడు. విద్యకు ఎలాంటి వయో పరిమితి లేదు. తమకు వచ్చిన విద్యను పదిమందికీ పంచుతూ సమాజానికి ఉపయోగపడే పనులు చేస్తే ఆ విద్య సార్థకమవుతుంది. విద్యను గురించి ఒక శతక కవి ఏమన్నాడో చూడండి.

'ఇచ్చునదె విద్య, రణమున
జొచ్చునదే మగతనంబు, సుకవీశ్వరులున్
మెచ్చునదె నేర్పు, వాదుకు
వచ్చునదే కీడుసుమ్ము! వసుధమ సుమతీ'

కవితా రచన:
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

మాసం : ఆశ్వయుజ; తిథి : పంచమి ఉ.7.23; జ్యేష్ఠ మ.3.08; రా.వ.11.44ల 1.27. | ఆదివారం 14-10-2018

**మేషం** : భార్య, భర్తల ఆలోచనలు, అభిప్రాయబేధాలు భిన్నంగా ఉంటాయి. ఫ్యాన్సీ, కిరాణా, సుగంధ ద్రవ్య వ్యాపారస్తులకు కలిసి వచ్చేకాలం. గృహానికి సంబంధించిన వస్తువులు కొనుగోలు చేస్తారు. విదేశాలు వెళ్లటానికి చేయు యత్నాలు ఫలిస్తాయి. మార్కెట్ రంగాల వారికి నిరుద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. **వృషభం** : రుణ యత్నాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. ఆర్థికంగా మంచి అభివృద్ధిని పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలకు, చిరు వ్యాపారులకు అన్ని విధాల కలిసి రాగలదు. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనిభారం పెరుగుతుంది. మీ సంతానం పై చదువుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. **మిథునం** : స్త్రీలతో సంభాషించేటప్పుడు సంయమనం పాటించండి. ఆడిటర్లు అసాధ్యమనుకున్న కేసులు సునాయాసంగా పరిష్కరిస్తారు. ఆత్మీయులకు విలువైన కానుకలు చదివించుకుంటారు. ఎప్పటి నుండో ఆగివున్న పనులు పునః ప్రారంభిస్తారు. వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. **కర్కాటకం** : ఉద్యోగ వ్యాపారాల్లో పురోభివృద్ధి సాధిస్తారు. విధినిర్వణలో దొర్లిన తప్పిదాల వల్ల పత్రికా సంస్థలలో వారికి మనస్థిమితం అంతగా ఉండదు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ వ్యాపారస్తులకు సంతృప్తి కానరాగలదు. ప్రయాణాలు అనుకూలిస్తాయి. దైవ, సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. **సింహం** : గృహావసరాలకు నిధులు సమకూర్చుకుంటారు. ప్రభుత్వ సంస్థల్లో వారు కొంత జాప్యం, ఒత్తిడి ఎదుర్కొనక తప్పదు. వస్త్రములు, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. స్త్రీలు అనవసరం విషయాల్లో జోక్యం చేసుకోవడం వల్ల భంగపాటుకు గురవుతారు. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. **కన్య** : ఉపాధ్యాయులక యాజమాన్యం ధోరణి నిరుత్సాహపరుస్తుంది. రవాణ, ఎదుమతులు, ట్రావెలింగ్ రంగాల వారికి ఆశాజనకం. కిరాణ, ఫ్యాన్సీ, సుగంధ ద్రవ్య వ్యాపారులకు కలిసివచ్చే కాలం. ప్రేమికుల మధ్య అనురాగ వాత్సల్యాలు పెంపొందుతాయి. వైద్యులకు పురోభివృద్ధి. ప్రముఖులను కలుసుకుంటారు. **తుల** : కొబ్బరి, పండ్లు, పూలు, హోటల్, తినుబండారాల వ్యాపారులకు పురోభివృద్ధి. కీలకమైన వ్యవహారాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవటం మంచిది. స్త్రీలు ధనవ్యయం విషయంలో జాగ్రత్త వహించ వలసి ఉంటుంది. కొంత మంది మీతో స్నేహం నటిస్తూనే మిమ్ములను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తుంది. **వృశ్చికం** : ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. సంఘంలో ఆదర్శజీవనం గడుపుతారు. చేపట్టిన పనులు సకాలంలో సంతృప్తిగా పూర్తి చేస్తారు. విద్యార్థులకు మిత్ర బృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. మిత్రులను కలుసుకుంటారు. **ధనుస్సు** : నూతన పథకాలు, ప్రణాళికలు చేపడతారు. వస్త్ర, బంగారం, వెండి వ్యాపారస్తులకు పురోభివృద్ధి. స్త్రీలు టివి. ఛానెల్స్ కార్యక్రమాలలో రాణిస్తారు. నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినపుడు ఆచి, తూచి వ్యవహరించండి. మీ అభిప్రాయాలను ఇతరులపై బలవంతంగా రుద్దటం మంచిది కాదని గమనించండి. **మకరం** : ప్రముఖులతో పరిచయాలు మీ ఉన్నతికి నాంది పలుకుతాయి. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. వాదోపవాదాలకు, హామీలకు దూరంగా ఉండటం మంచిది. కొత్త రుణాల కోసం అన్వేషిస్తారు. ముఖ్యుల కోసం షాపింగ్ చేస్తారు. ఆలయాను సందర్శిస్తారు. **కుంభం** : బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. ప్రతి విషయాన్ని సునిశిత దృష్టితో పరిశీలించాల్సి ఉంటుంది. ఇతరులు మీ నుంచి సమాచారం రాబట్టేందుకు ప్రయకత్నిస్తారు. వ్యాపారాలు, ఉపాధి పథకాల్లో నిలదొక్కుకోవటానికి బాగా శ్రమించవలసి ఉంటుంది. **మీనం** : రవాణా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వాహనం కొనుగోలుకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. అతిధ మర్యాదలు బాగుగా నిర్వహిస్తారు. విదేశాల నుండి ఆహ్వానాలు లభిస్తాయి. భూమి కొనుగోలుకై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్య, వైజ్ఞానిక రంగాలలో వారికి శుభం చేకూరుతుంది.

# సాయిబాబా చిన్న కథలు



### 'అమృతస్య పుత్రః'

అదే నిజమైన త్యాగము. త్యాగము వలన వైరాగ్యము, వైరాగ్యము వలన యోగము'' అని బోధిస్తూ, అతనిని ఆలింగనం చేసుకున్నాడు.'' కానీ ఆ వ్యక్తి వణికి పోతూ వున్నాడు. భయం. ఆనందం అతనిలో కలుగుతున్నది. ''స్వామీ! నా పాపములు మిమ్ములను అంట కుండుగాక'' అని అన్నాడు అతడు.

చైతన్యుడు అతనిని అమాయకత్వమునకు నవ్వుతూ ''అమాయకుడా? ఇక్కడ నీవు, నేను ఒకటే. ఇదిగో నామమును ఉపదేశిస్తున్నాను'' అని చెవిలో ఏదో నామమును పలికాడు. చైతన్యుడు పలికిన నామము ఆ వ్యక్తి హృదయాల్ని సూటిగా తాకింది. ఆ క్షణములోనే అతనిలో పరివర్తన కలిగింది. ఆనందంతో ''స్వామీ! నావంటి భాగ్యశాలి ఎవరూ ఉండరు. నేను పతితుడను కాను. పావనుడను. నన్ను ఇంత కాలము అంటుకుని వున్న దేహభ్రాంతి యీ క్షణము నుండి నన్ను వీడినది. ''నేను నేనే'' అని తెలుసు కున్నాను. నేను అమృత పుత్రుడను'' అని చైతన్యునితో పలికాడు.

### పునరపి జననం

బలిచక్రవర్తి యొక్క కుమార్తె రత్నమాల బలిచక్రవర్తిని దానము అడిగే నిమిత్తము వచ్చిన వామనమూర్తిని చూచింది. దివ్యతేజస్సుతో, ముద్దులొలుకు మోముగల ఆ వటువును చూసి ''ఆహా! ఎవరీ సుందరమూర్తి! మహా తేజోవంతుడుగా ఉంటున్నాడు. సమస్త కళలు ఇతని యందు మూర్తీభవించి యున్నవి. షోడశకళలతో వెలిగిపోతున్న ఈ బాలుడే నాకు పుత్రుడుగా జన్మించి వుంటే ఎంత బాగుండేది. అంతటి అదృష్టము కలుగుట సాధ్యమా! ఆ బాలునికి ప్రేమతో పాలిచ్చి లాలించి పాలించే భాగ్యము వుండేది కదా!'' అని అనేక విధములుగా భావన చేసింది. అట్లు ఊహాలోకంలో పారవశ్యముతో మునిగి వున్నప్పుడు ఆమె వామనుడు తన తండ్రికి ఏమి అడిగినాడో, తన తండ్రి ఏమి యిస్తున్నాడో, అసలు అక్కడ ఏమి జరుగుతుందో గుర్తించలేదు. కొంత సేపటికి ఆమె కన్నులు తెరచి చూచేటప్పటికి తాను చూచిన దృశ్యము సహించలేకపోయింది. తన తండ్రి తలపై వామనుడు పాదము పెట్టి అణగద్రొక్కడం జరిగింది. రత్న మాలకు పట్టరానంత కోపము వచ్చింది. చిందులు త్రొక్కుతూ ''నా తండ్రి శిరస్సుపై ఒక బీద బ్రాహ్మణుడు కాలు పెట్టి పాతాళమునకు అణగద్రొక్కుటయా!'' అని ఆవేశముతో లేచింది. ఆమెలోని రాక్షసత్వం పైకి ఉబికింది. వామనుని చంపాలని ప్రయత్నించింది. బలిచక్రవర్తి సమయస్ఫూర్తితో ఆమెను సమాధానపరిచాడు. ఒక నిముషంలో ప్రేమ, మరొక నిముషంలో ద్వేషం ఈ రెండు పరస్పర వైరుధ్య ఉద్వేగాలకు గురి అయింది ఆమె. వామనునికి పాలివ్వాలని ఒక కోరిక.

...సశేషం

## సంకీర్తన



రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం

యలమంచిలి రూరల్ : ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తహశీల్దార్ వై.అప్పలరాజు సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలు, బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31లోగా క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. 18 ఏళ్ల నిండిన యువతీ యువకులకు ఓటర్లుగా నమోదు చేయడం చనిపోయిన వారిని వలస వెళ్లిన వారిని గుర్తించి జాబితా నుంచి తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎన్నికల విభాగం, కుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య వివాహ
పరిచయ వేదిక
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆర్యవైశ్య కులస్తులు వివాహ పరిచయ వేదికలో పాలు పంచుకునే వారు సంప్రదించండి
అక్టోబరు 28, ఆదివారం

రిజిస్ట్రేషన్లకు చివరి తేది : 25-10-18
ఉమియా భవన్ కళ్యాణ మండపం
సుబ్రహ్మణ్య స్వామి గుడి ఎదురుగా
ఎన్.ఏ.డి జంక్షన్, విశాఖపట్నం
98491 03826
80741 93882
Email : vasavivivahaparichayavedhika@gmail.com

DMK ITI (p)
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

APOSS (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.)
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

## ప్రశాంతి పాలిటెక్నిక్‌లో మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన



అచ్యుతాపురం : స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. శనివారం రాష్ట్ర శిక్షణ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉద్యోగం రథం అద్వర్యం లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 600 మంది నిరుద్యోగులు హాజరయ్యారు .12 పరిశ్రమల ప్రతినిధులు హాజరైన ఈ జాబ్ మేళా లో రాత పరీక్షా, మౌఖిక పరీక్ష ఆధారంగా ఎంపిక జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరావు తెలిపారు.

## అంతర్ జిల్లా దొంగ అరెస్టు : 1.50 లక్షలు రికవరీ



విజయనగరం: స్థానిక ఒన్‌టౌన్, టూటౌన్ పరిధిలో పలుచోట్ల దొంగతనాలకు పాల్పడిన పాతనేరస్థుడు కర్నాల పైడిరాజు(26) విజయనగరం సిసిఎస్ డిఎస్పీ ఏ.స్.చక్రవర్తి ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయి పూప్రగోదావరి కాకినాడకు చెందిన వాడు. గతంలో అనేక దొంగతనాలకు పాల్పడ్డాడు. విజయనగరం రైల్వేస్టేషన్ ప్రాంతంలో అనుమానాస్పందంగా తిరుగుతుండగా పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు నిందితుడ్ని అరెస్ట్ చేశారు. అతని వద్దనుండి ఒకలోఆ 50వేల రూపాయలు విలువగల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న వారిలో ఐ.సన్యాసి రావు, ఎస్.ఎస్. నాయుడు, ఎం.నీలకంఠం, సిహెచ్.గోపాలకృష్ణ, ఎన్.వి.రమణ, జి.శ్రీనివాస్ ఉన్నారు. పి.జగన్మోహనరావు, జి.మహేష్ ఉన్నారు.

## 41వవార్డులో మన వార్డు మన బాధ్యత స్వచ్ఛత మన లక్ష్యం



కంచరపాలెం : సంకల్ప సేవ సొసైటీ ఆధ్వర్యంలో ఆసవాని పాలెం 41 వార్డ్ లో స్వచ్ఛత పై అవగాహన కార్యక్రమం లొ అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్తమం జీవీఎంసీ జోన్ 4 ఆద్వారములో జరిగిన కార్య క్రమంలో భాగంగా వార్డులో మన వార్డు మన బాధ్యత స్వచ్ఛత మన లక్ష్యం అని లక్ష్యంతో వార్డు పరిసర ప్రాంతాల్లో జివిఎంసి సిబ్బంది పర్యటించి పరిసర ప్రాంతాలలో పరిరక్షణ వాటి ప్రాముఖ్యతను గురించి స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎంసీ సిబ్బంది డి సిఎం నాయుడు డిసి జయలక్ష్మి, టిడిపి వార్డు నాయకులు పెంటకోట అజయ బాబు, హరి, మహిళలు స్థానికులు సంకల్ప సభ్యులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న ఆలయ అనువంశిక ధర్మకర్త పి.అశోకగజపతిరాజు



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం నాడు ఆలయ అనువంశికధర్మకర్త పూసపాటి అశోకగజపతిరాజు సతీసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు ముందుగా ఆలయ అధికారులు వీరికి పూర్ణకుంభ స్వాగతం పలుకగా అంతరాలయంలో అర్చకస్వాములు వీరి గోత్రనామములతో ప్రత్యేకార్చనలు జరపగా అనంతరం కప్పస్తంభ ఆలింగనం అనంతరం బేడా మండపంలో వైదికులు వేదాశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వీరికి స్వామివారి తీర్ధప్రసాదములు అందజేశారు అనంతరం సింహగిరిపై జరుగుతున్న వివిధ అభివృద్ధిపనులు పర్యవేక్షించి వివరాలు అడిగితెలుసుకున్నారు.

## రాక్ స్టార్ యూత్‌కి శేఖర్ కబడ్డీ మెటిరీయల్ అందజేత



పరవాడ: పరవాడ మండలములో ఈ మధ్య కాలంలో జరిగిన గ్రామ స్థాయి మండల స్థాయి కబడ్డీ పోటీలలో విజేతలుగా నిలిచిన పరవాడ మండల రాక్ స్టార్ యూత్ కివైఎస్ఆర్సీపీ మండల యూత్ అధ్యక్షుడు పెదిశెట్టి శేఖర్ అభినందిస్తూ యూత్ సభ్యులకి కబడ్డీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ క్రీడల్లో మున్ముందు ఇంకా బాగా రాణించి మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ పైల హరీష్, లాలం సన్యాసిరావు, వర్రి నుకేంద్ర, సి హెచ్ గోపి, గొంతెన సురేష్, అడప ఆనంద్, కృష్ణ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నాయకుల పాదయాత్ర



భీముని పట్టణము : భీమిలి మండలం లక్ష్మీపురం, సింగన బంధ,రెడ్డి పేట,ఎస్సీ కాలనీ,యాత పేట లలో జనసేన పార్టీభీమిలీ నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన 8వ రోజు పాదయాత్ర లో భాగంగా ఈ రోజు సుమారు 1100 గడపలలో జనసేన సిందంతాలు, మేనిఫెస్టోల కరపత్రాలు పంచడంతోపాటు పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు.

స్థానికులు తమ గ్రామం వెనుకబడి ఉందని, ఎటువంటి అభివృద్ధి లేదని వాపోయారు. వీరి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని జనసేన నాయకులు ఆలీవర్ రాయి అన్నారు ఇందులో నాని, శ్రీను, ఈశ్వర్ రెడ్డి, శ్రీకాంత్, బాలు, రాజు తో పాటు స్థానిక జనసేన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చర్మకారులకు గొడుగులు పంపిణీ



చర్మకారులకు గొడుగులను పంపిణీ చేసిన విజయ్‌బాబు

నర్సీపట్నం : టెక్నో మొబైల్స్ డిస్ట్రిబ్యూటర్ రవి సమకూర్చిన గొడుగులను చర్మకారులకు(చెప్పులు కుట్టుకునేవారికి) శనివారం అయ్యన్న యువసేన అధ్యక్షుడు చింతకాయల విజయ్ బాబు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ రోడ్డు ప్రక్కన ఎండనక, వాననక ఎటువంటి నీడా లేకుండా చెప్పులు కొడుతూ జీవనాన్ని గడుపుతున్నారన్నారు. ఇటువంటి వారికి తమ వంతుగా సాయంగా నిడనిచే గొడుగులను పంపిణీ చెయ్యడం అభినందించదగ్గ విషయం అన్నారు. రానున్న రోజుల్లో అబీద్‌సెంటర్‌లోనే శాశ్వతంగా షాపులు ఏర్పాటు చేసుకునేలా మంత్రి అయ్యన్న దృష్టికి తీసుకువెళతామన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



భీమునిపట్నం : భీమిలి మండలం బోడమెట్టపాలెం గ్రామ పంచాయతీ శివారు రామనాయుడు పేటకు రోడ్డు నిర్మాణానికి మరియు టి నగరపాలెం గ్రామానికి రోడ్డు నిర్మాణానికి మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ముందున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇంచార్జీ చిక్కాల విజయ్ బాబు, డిఎల్ డీఏ చైర్మన్ గాడు వెంకటప్పడు, ఏఎంసీ చె%ర్మన్ కోరాడ నాగభూషణరావు, గిడ్డంగుల డైరెక్టర్ మణిశంకర నాయుడు , భీమిలి ఎం.పి.పి. యరబాల కృష్ణవేణి అనిల్ ప్రసాద్, భీమిలి మండల పార్టీ అధ్యక్షులు డిఏఎన్ రాజు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి , జడ్పీటీసీ అప్పారావు , వైస్ ఎంపీపీ గరికిన నాగమణి పరశురామ్ , ఆనందపురం మండల పార్టీ అధ్యక్షుడు బి ఆర్ బి నాయుడు , భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, జిల్లా కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, తహశీల్దార్ గంగాధర్, అధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛా ఆలోచనలను ఆహ్వానించాలి

రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్

ఆంధ్ర విశ్వవిద్యాలయంః చిన్నారుల్లో జ్వలించే స్వేచ్ఛా ఆలోచనలను ఆహ్వానించి, ప్రోత్సహించాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ సైకాలజీ విభాగం, ఇండియన్ స్కూల్ సైకాలజీ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల ఆలోచనలను ఎల్లవేళలా స్వాగతించాలన్నారు. నేటి పాఠశాల విద్యా విధానాలు సైతం చిన్నారులపై వత్తిడిని పెంచుతున్నాయన్నారు. అదే విధంగా సమ వయస్కుల నుంచి వస్తున్న వత్తిడి సైతం వీరిపై ప్రభావం చూపుతోందన్నారు.నేటి సమాజంలో చైల్డ్ సైకాలజీ ఎంతో అవసరమన్నారు. సైకాలజీ నిపుణులకు విశ్లేషణ నైపుణ్యాలు ఎంతో అవసరమన్నారు.

ఇన్‌స్పా పూర్వ అధ్యక్షులు జి.పి ఠాకూర్ మాట్లాడుతూ జీవతం నిరంతర అధ్యయన ప్రక్రియగా సాగుతుందన్నారు. నిరంతరం చర్చించడం, అభివృద్దిని సాధించడం ఎంతో అవసరమన్నారు. భవిష్యత్తులో ఏ విధంగా ముందుకు సాగాలనేది నిర్ణయించాలన్నారు.మానసిక పరీక్షను ప్రతీ సంవత్సరం నిర్వహించాలన్నారు. ఇండియన్ సైన్స్ కాంగ్రేస్ పూర్వ అధ్యక్షుడు నిర్మల్ కె సక్సేనా మాట్లాడుతూ చిన్నారులకు అర్ధవంతమైన జీవనాన్ని ఇవ్వాలన్నారు. చిన్నారులపై అధికంగా తల్లిదండ్రులు ఆకాంక్షలు పెట్టుకోవడం. వారికి అధికంగా రక్షణ కల్పించడం వారి ప్రగతికి అవరోధంగా నిలుస్తాయన్నారు.

మలేషియా ప్రతినిధి ఆచార్య బాల రాధ క్రిష్ణన్ మాట్లాడుతూ సదస్సులో నేర్చుకున్న జ్ఞానాన్ని సంబంధిత శాఖలో అణ్వయించడం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు ఆలోచన విధానాన్ని సునిశితంగా పరిశీలించడం ఎంతో అవసరమన్నారు. సదస్సు కన్వీనర్ఆచార్య ఎం.వి.ఆర్ రాజు సదస్సు నివేదిక అందించారు. అనంతరం సదస్సులో పాల్గొన్న ప్రతినిధులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు.

## పసుపు కుంకుమపై గ్రామాల వారీగా అవగాహన

రావికమతం : చంద్రన్న పసుపు కుంకుమ నగదు అందని మహిళా సంఘాల సభ్యులను గుర్తించేందుకు గ్రామాల వారీగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని వెలుగు ఏపిఎం ఎల్.పద్మావతి తెలిపారు. మండలంలో మొత్తం 1636 గ్రూపులకు పసుపు, కుంకుమ నగదు పొందని గ్రూపుల్లో 43 మంది ఉన్నట్లు గుర్తించామన్నారు. వారి వివరాలను యాప్‌లో నమోదు చేసి ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. దసరాలోగా వారికి డబ్బులు జమ అవుతాయని ఆమె చెప్పారు.

**ఎస్ఎస్‌సి మార్కులిస్టు పడిపోయింది**

యానాం జిఎంసి బాలయోగి నగర్‌కు చెందిన ఒగ్గు భాస్కర్‌శ్రీనివాసు, S/o.ఆఫ్ ఒగ్గు సత్యనారాయణకు చెందిన ఎస్-ఎస్‌సి మార్కులిస్టు రూల్ నెంబర్ 1108601539 మార్కులిస్టు పడిపోయింది. ఈ నెల 6వ తేదీన ఇంటివద్ద నుండి పాంచాలవారి వీధిమీదుగా ఆఫీసు నిమిత్తం జెరెక్స్ తీయించుటకు వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయింది. ఇది ఎవరికైనా దొరికినయెడలా ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాం.

ఒగ్గు భాస్కర్ శ్రీనివాసు, S/o. వి. సత్యనారాయణ, డోర్ నెంబర్ 7-12-212, జిఎంసి బాలయోగినగర్, యానాం. సెల్‌నెంబర్ 9912182437, 9133443214.

## తాగునీటి పథకం మంజూరుకు వినతి



కన్నంపాలెం: గ్రామంలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని, మరో నీటి పథకాన్ని మంజూరు చేయాలని కన్నంపాలెం గ్రామస్తులు అధికారులకు విన్నవించుకున్నారు. మండలంలోని కన్నంపాలెం గ్రామంలో గ్రామదర్శిని కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా భూముల స్వచ్ఛి కరణ చేయాలని రైతులు కోరారు. కొంత భూమి తమ పేరుపై ఉంటే మరికొంత వేరొకరి పేరుపై ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రికార్డులను పరిశీలించి భూములను సరి చేయాలని కోరారు. రెవెన్యూ రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రవికుమార్ పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాలపై జంపా సూరిబాబు ఆధ్వర్యంలో శివగణేష్ జానపద బృందం వివరించారు.

## భూముల క్రమబద్దీకరణకు నెలాఖరు వరకు గడువు

రోలుగుంట : సాదాబైనామా(తెల్ల కాగితంపై భూమి క్రయ, విక్రయాలు) ద్వారా కొనుగోలు చేసిన భూముల క్రమబద్దీకరణకు ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం గడువు పెంచిందని తహశీల్దార్ సివి.చయనులు తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూఇప్పటి వరకు 7396 దరఖాస్తులు రాగా, రోలుగుంట మండలం నుంచి 92 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు.

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**I.A.393/2018 in O.S.153/2018**
**Between:**
**Sri. Nandika Appa Rao & 3 others...Petitioners/Plaintiffs**
**And**
**Sri. Vulamparthi Rambabu & 9 others ...Respondents/Defendants**

**NOTICE**

**To,**
**RESPONDENT No.9**
**Sri. Vulamparthi Varahala Babu,**
**S/o. Rambabu, Hindu, aged about 22 years,**
**R/at. Manyapuratla, Nathavaram Mandal,**
**Narsipatnam Taluk, Visakhapatnam District.**

Please take notice that above named petitioners/ plaintiffs had instituted the above I.A. against you for seeking temporary injunction and the matter stands posted to **22-10-2018** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **22-10-2018 at 10:30 A.M** to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

**(By Order of the Hon'ble Court)**
**Y.V.V.S.N LAW CHAMBERS**
**G. RAVI KUMAR**
**K. SRINIVASA RAO**
**Advocates**
**# 33-12-50, Allipuram, Visakhapatnam.**
**Cell: 9848191525 / 9293808414**

**IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**O.S.153/2018**
**Between:**
**Sri. Nandika Appa Rao & 3 others ...Plaintiffs**
**And**
**Sri. Vulamparthi Rambabu & 9 others ...Defendants**

**NOTICE**

**To,**
**DEFENDANT No.9**
**Sri. Vulamparthi Varahala Babu,**
**S/o. Rambabu, Hindu, aged about 22 years,**
**R/at. Manyapuratla, Nathavaram Mandal,**
**Narsipatnam Taluk, Visakhapatnam District.**

Please take notice that above named plaintiffs had instituted the above suit against you for seeking permanent injunction and the matter stands posted to **22-10-2018** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **22-10-2018 at 10:30 A.M** to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

**(By Order of the Hon'ble Court)**
**Y.V.V.S.N LAW CHAMBERS**
**G. RAVI KUMAR**
**K.SRINIVASA RAO**
**Advocates**
**# 33-12-50, Allipuram, Visakhapatnam.**
**Cell: 9848191525 / 9293808414**

# తెలంగాణాలో కాంగ్రెస్ విజయం తథ్యం

తాళ్లరేవు: తెలంగాణా రాష్ట్రంలో జరగునున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకోవడం తథ్యం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కాశీ లక్ష్మణ స్వామి జోస్యం చెప్పారు. అధికారంలోఉన్న టిఆర్ఎస్ పార్టీ ప్రజల ఆశయాలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని నియంతృత్వ పోకడలకుపోయి ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఆయన కుటుంబ పాలనగా మార్చుకొని ఇతర పాంర్టీల నుండి ఎమ్మెల్యేలను కొనుగోలుచేసి రాజ్యాంగ విలువలకు త్రిలోదకాలు ఇచ్చారన్నారు. తెలంగాణా కొసం పోరాటం చేసిన యువకులపై పెట్టిన కేసులను ఎంత్తివేయకుండా ఇప్పటికీ వారిని కోర్టులచుట్టూ తిప్పుతున్నారన్నారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే వారి కుటుంబంలోనున్న కేసులను ఎత్తివేసి కుటుంబ పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. లోపాయికారిగా బిజెపితో ఒప్పందం కుదుర్చుకొని ముందుస్తు ఎన్నికలకు వెళ్ళడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టేందుకు సిధంగా ఉన్నారని మహాకుటమిలోని అన్ని పార్టీలు కలుపుకుని అన్ని సీట్లను కైవసం చేసుకుంటామన్నారు. గద్దరలాంటి విప్లవనాయకుడు కాంగ్రెస్ పార్టీతో జతకలసి వెళ్ళడం శుభపరిణమం అన్నారు.



జగన్నాధపురం, అక్కయ్యపాలెంలో గల శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రీ లలితా త్రిపురసుందరి దేవి అలంకరణతో భక్తులకు దర్శనంమిచ్చారు.

# శ్రీ అన్నపూర్ణ దేవీ అలంకారములో అమ్మవారు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో దేవస్థానం ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా శనివారము దుర్గమ్మవారు అన్నపూర్ణ దేవీ అలంకారములో భక్తులకు దర్శనము ఇచ్చారు.అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు అమ్మవారిని దర్శించుకొన్నారు. అమ్మవారి ఆలయంలో సాయంత్రం సువాసినులచే లలితా స్తోత్ర పారాయణము నిర్వహించారు.అమ్మవారి ఆలయంలో వైదిక కార్యక్రమాలను దేవస్థానం పిర్వోతులా.రాముడు పర్యవేక్షిస్తున్నారు.

# శ్రీమహిషాసురమర్ధని అమ్మవారి దండ వేలంపాట



అమలాపురం : అమలాపురం పట్టణంలోని రవణంవీధిలో కొలువుతీరియున్న శ్రీ మహిషాసురమర్ధని అమ్మవారి దండను రూ.50,400లకు వేలంలో దక్కించుకున్నారు. విజయదశమి పురస్కరించుకుని ఈ నెల 18వ తేదీ గురువారం అమ్మవారి ఊరేగింపు సందర్భంగా మొదటి దండను అమ్మవారి మెడలో వేసేందుకు వేలంపాట జరిగింది. అమలాపురం పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, ఐజేయు సభ్యులు మండేల నాగ వెంకట ప్రసాద్(బాబి) తనయుడు మండేల తేజ, బసవా సత్యసంతోష్లు రూ.50,400లకు వేలం పాటలో దక్కించుకున్నట్లు శ్రీశ్రీశ్రీ మహిషాసురమర్ధని ఉత్సవ కమిటీ, రవణంవీధి యువజన సంఘం తెలిపారు. ఈ సందర్భంగా రవణం బుల్లియ్య దండును దక్కించుకున్న వారికి అమ్మవారి చిత్రపటాలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో రవణం బుల్లి అమ్మిరాజు, రవణం వెంకటేశ్వరరావు, అరిగెల బుజ్జి, నూకల బుల్లినాయుడు, సూదా చిన్నా, చిక్కం రాజబాబు, రవణం నాగబాబు, రవణం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

## హోంమంత్రి చినరాజప్ప



అమలాపురం : శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. అమలాపురం పట్టణంలో రూ.1.40కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన మోడల్ పోలీస్ స్టేషన్‌ను రాష్ట్ర డీజీపీ ఆర్.పి.ఠాకూర్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకోసారి శాంతిభద్రతల విషయంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తూ.. ముందుకు సాగుతున్నామన్నారు. పోలీసుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందులో భాగంగానే ఇటీవల పోలీసుల జీతాలను కూడా పెంచామని చెప్పారు. డీజీపీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ, ఇతర అంశాలపై ఇక్కడ దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. శాసన మండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ హోంమంత్రిగా చినరాజప్ప వచ్చిన తరువాత శాంతి భద్రతలు కట్టుదిట్టంగా అమలవుతున్నాయని తెలిపారు..ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో 10వేల మంది పోలీసులను నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇప్పటికే వినతిపత్రం అందించామని తెలిపారు. అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు మాట్లాడుతూ పోలీసు శాఖలో కానిస్టేబుళ్ల సంక్షేమానికి పెద్దపీట వేయాలన్నారు. కోనసీమలో ప్రకృతి వైపరీత్యాలు ఎక్కువగా ఉన్నాయని చమురు సహజ వాయు నిక్షేపాలు కూడా ఎక్కువగా ఉన్నాయని, ప్రమాదాలు కూడా ఎక్కువేనని ఇందుకు సంబంధించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని డీజీపీని కోరారు. తరువాత అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎ.వి.ఎల్.ప్రసన్నకుమార్, పురపాలక సంఘ చైర్మన్ చిక్కాల వినాయకరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, మాజీ ఎమ్మెల్యేలు చిల్లా జగదీశ్వరీ, కుడిపూడి చిట్టబ్బాయి, మాజీ ఎంపీ అయితాబత్తుల బుచ్చిమహేశ్వరరావు, అమలాపురం పట్టణ సీఐ చవ్వాకుల శ్రీరామకోటేశ్వరరావు, అమలాపురం ఎంపీపీ యెరుబండి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో అధికారుల పరిశీలన

యానాం: గ్రామాలలోని సమస్యల పరిష్కారానికి ప్రజలవద్దకు అధికారుల బృందం పర్యటించారు. శనివారం ఉదయం పరిపాలనాధికారి దవలూరి సుబ్రమణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తపేట గ్రామంలో పర్యటించి ప్రజలను కలుసుకుని వారియొుక్క సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజలలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడంలో తీవ్ర జాప్యం జరగడంవలన దుర్వసన వెలువడుతుందని ఎప్పటికప్పుడు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరా సక్రమంగా అందుతుందని ప్రజలు ఆయనకు వివరించారు. పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేని యెడలా దోమలు పెరిగిపోయి అంటు రోగాలు ప్రభలే అవకాశం ఉందని ఎవరి ఇంటి వద్దవారు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజ, ఎస్పి. నితిన్‌గోహల్, మున్సిపల్ సిబ్బంది జి. రాంబాబు, ఒల్డేహెూం సిబ్బంది కోరుకొండ అప్పారావు, ఆర్ఎఒ కార్యాలయం స్టెనో కె. ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కీళ్ళ మార్పిడిపై క్యూవన్‌లో శిక్షణ



ఆరిలోవ : కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స అన్ని ప్రాంతాల వారికి అందుబాటులో తేవాలనే కృత నిశ్చయంతో క్యూ వన్ ఆసుపత్రి అధినేత ఆర్థో ప్లాస్టి సర్జన్ టి. రమణమూర్తి ఆర్థోపెడిక్ సర్జన్లకు క్యూ వన్‌లో శిక్షణా తరగతులు నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఉత్తరాంధ్ర ఆర్థోపెడిక్ సర్జన్ల అసోసియేషన్‌తో సంయుక్తంగా ఆధునిక కృత్రిమ కీళ్ళ అమరిక వైద్యంపై రాష్ట్రంలో మొదటిసారిగా 200 మంది సర్జన్లకు రెండు రోజులు క్యూ వన్ తర్ఫీదు ఇస్తున్నట్లు డాక్టర్ రమణ మూర్తి తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఆర్థోపెడిక్ సర్జన్లు టి. రమణ మూర్తి, గురవ రెడ్డి, విబిఎస్ ప్రసాదు, చంద్రశేఖర్ శనివారం క్యూవన్ ఆడిటోరియంలో జ్యోతి ప్రజ్వలించి ప్రారంభించారు. జిమ్మర్, మేక్స్ కంపెనీలు తయారుచేసే కృత్రిమ కీళ్ళను ప్రదర్శనలో ఉంచారు. మెడిసన్ పిజి విద్యార్థులు కూడా శిక్షణకు హాజరయ్యారు.

## పట్టణంలో పలు దేవాలయాలలో విజయదశమి పూజలు

పెద్దాపురం: పెద్దాపురం పట్టణంలో దేవినవరాత్రి సందర్భంగా పలు దేవాలయాలలో అమ్మవారి పూజలు ఘనంగా జరుగుచున్నవి. పట్టణంలో అన్ని దేవాలయాలతోపాటు ముఖ్యమైన సెంటర్లలో అమ్మవారి విగ్రహం పెట్టి పూజలు నిర్వహిస్తున్నారు. పులిమేరు, కట్టమూరు, వడ్లమూరు, జి. రాగంపేట, ఆరస.బి. పట్నం, మర్లావ, కొరిడపల్లి మొదలగు చోట్ల ఉత్సవారలు నిర్వహిస్తున్నారు. దీంతో పెద్దాపురం పట్టణంలోను, మండలంలోను దసరాసందండి నెలకొంది.

## మహారాణి కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. శిబిరం

పెద్దాపురం: స్థానిక మహారాణి కళాశాలకుచెందిన ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో ఈ నెల 13వ తేదీనుండి 19వ తేదీ వరకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పి.వో. తెలిపారు. పట్టణంలో ఎన్.టి..ఆర్. నగర్, రాజీవ్ కాలనీ, కొండమ్మపేట, పద్మనాభకాలనీ, బంగారమ్మ గుడివీధి పలు ప్రాంతాలలో పరిశీలించి, స్వచ్ఛత సేవ, వనం - మనం, ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాయి శివరాజు, ఏసుబాబు, అచ్చిరెడ్డి, తాతాజీ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరం



రావులపాలెం : స్థానిక బోయ్స్ హైస్కూల్లో యుటిఎఫ్ రావులపాలెం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానిక గౌతమి నేత్రాలయం, రాజమండ్రి శ్రీరామా డెంటల్ ఆసుపత్రి వైద్యులు పాల్గొనగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్. జ్యోతిబసు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 160 మందికి కంటి, దంత వైద్య పరీక్షలు నిర్వహించగా 10 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని తెల్పి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కె. అర్జునరావు, సుబ్బరాజు, డేవిడ్‌రాజు, లక్ష్మీపతిరావు, ఆంజనేయులు, ఎస్. దుర్గారమేష్, డాక్టర్ కె. దివ్యభాను, సిహెచ్. పోసిబాబు, మండల కార్యకర్తలు, పెన్షనర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సింహ వాహనంపై ఊరేగిన వెంకన్న

యానాం: శ్రీభుసమేత శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో సింహ వాహనంపై యానాం వెంకన్నను ఊరేగించారు. శనివారం సాయంత్రం రజకసంఘం ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద సింహం వాహనంపై స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ జి. గౌరీసరోజ, ఎస్పి, నితిన్ గోహల్, దేవస్థాన కమిటీ చైర్మన్ కె. ఉమాశంకర్, మున్సిపల్ మాజీ చైర్మన్ జి. చంద్రరావు, సంఘ నాయకులు పూజలు చేసి వాహనాన్ని ప్రారంభించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు బాణాసంచా కాల్పుమధ్య పురవీధులో ఊరేగించారు. అడుగడుగున స్వామికి భక్తులు పూజలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన ఊరేగింపు రాత్రి 11 వరకు కొనసాగింది. స్వామి వారి పవళింపుసేవతో ఉత్సవం ముగిసింది.

# జనసేన పార్టీ నాయకులతో సమావేశం



భీమునిపట్టణం: ఈ నెల15వ తేదీన ధవళేశ్వరం బ్యారేజి మీద జరగబోయే జనసేన కవాతుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు భీమిలీ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులుతో అలీవర్ రాయ్ మాట్లాడుతూ పార్టీ నాయుకులు ధవళేశ్వరం వెళ్ళడానికి 5ఎసి బస్సులు 10 కార్లు ఏర్పాటు చేశామని. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసైనికుల. కవాతు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ అన్ని ప్రాంతలనుండి జనసైనికులు కవాతులో పాల్గొనుటకు గాను కమిటీ వేయడం జరిగిందని . గోవింద్ (బాలు) - ఆనందపురం, శ్రీకాంత్ - 5వ వార్డ్, ఈశ్వర్ రెడ్డి - కాపులుప్పాడ, నాని - 5వ వార్డ్, రాజు - మంగమారి పేట, అనీల్ - ఉప్పాడ, సుకుమార్ -72వార్డ్, నాయుడు - తగరపువలస, శ్రీనివాస్ -రెడ్డిపల్లి. రవి పద్మనాభం, సుబ్రహ్మణ్యం - 4 వార్డ్ అశ్వంత్ - 6 వార్డ్ బస్ వివరాలకీ వీరిని సంప్రదించగలరు. పాల్గొన ఆసక్తి ఉన్న జనసైనికులు తమ ప్రాంతం బట్టి మీకు సమీపంలో నున్న కమిటీ సభ్యులు వెంటనే సంప్రదించాలని, సొంత వాహనాలు మీద వచ్చువారు వినోద్‌ని సంప్రదించాలని ఆయన అన్నారు.

# తమపై ఉదార స్వభావానికి ఋణపడిఉన్నాం

## ఎపి రజక జన సేవా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ర్యాలి సాయిబాబా



రావులపాలెం: అను నిత్యం సమాజ సేవ చేస్తున్న రజక జాతి పట్ల ప్రేమతో 50 ఏండ్లు నిండిన రజక వృత్తిదార్లకు పించన్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రజకులంతా ఋణపడి ఉంటామని ఎపి రజక జన సేవా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు ర్యాలి సాయిబాబా అన్నారు. శనివారం రావులపాలెం రజక సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముఖ్య అతిధిగా ఎపి రజన జన సేవా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు ర్యాలి సాయిబాబా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర పురోభివృద్ధిలో భాగంగా వెనుక బడిన కులాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రజకులకు దోభీగాట్లు నిర్మాణం, మరమ్మత్తులకు నిధులు కేటాయించడమేకాక ఆదరణ పథకంతో అధునాతన వృత్తి పరికరాలు అందించి రజకుల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నారన్నారు. అంతేకాక దేశంలో 19 రాష్ట్రాల్లో రజకులు ఎస్సిలుగా ఉన్నారని, మన రాష్ట్రంలో బిసిలుగా ఉన్న రజకులకు ఎస్సి స్టేటస్ కల్పించడానికి కృతనిశ్చయంతో ఉండి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి కేంద్రానికి సిఫారసు చేయతలపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక జనసేవ సంఘ గౌరవ అధ్యక్షుడు నడిపూడి సూర్యనారాయణ, స్థానిక రజక సంఘ నాయకులు పెరవలి వెంకటేశ్వరరావు, ఊబలంక విఘ్నేశ్వరరావు, ఆలమూరు సూరయ్య, కట్టుంగ అన్నవరం, ఊబలంక శ్రీనివాసరావు, మల్లేశ్వరపు పెద్ద పుల్లయ్య, రాజమండ్రి శ్రీనివాసరావు, వివిధ గ్రామాల రజక సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో దూసుకు పోతున్న కొమ్మా.కైలాష్ వర్మ

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్ధానిక శాంతిశ్రీ విద్యానికేతన్ విద్యార్థి ఇటు చదువులోనూ,అటు ఆటలలోనూ తనదైన శైలిలో దూసుకుపోతున్నాడు. ఇటీవల కాకినాడలో జరిగిన సీఎం కప్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో తన సత్తా చూపి స్టేట్ సెలక్షన్‌కు ఎంపికైన నెల్లూరు జిల్లా గూడూరులో శనివారము జరిగిన టోర్నమెంట్‌లో కొమ్మా.కైలాష్ వర్మ తనదైన శైలిలో దూసుకుపోతున్నాడు. కైలాష్ వర్మకు శాంతిశ్రీ మేనేజ్‌మెంట్ మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేస్తూ 14,15వ తేదీలలో జరిగే టోర్నమెంట్లలో కూడా విజయం సాధించాలని కోరారు.

# విద్యార్థులు క్రీడలపై ఆశక్తి పెంచుకోవాలి

## ఎస్సై సిహెచ్ విద్యా సాగర్



రావులపాలెం : విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోను రాణించాలని, క్రీడలు మానసకోల్లాసానికి దోహదపడతాయని ఎస్సై సిహెచ్ విద్యా సాగర్ అన్నారు. శనివారం స్థానిక గవర్నమెంటు జూనియర్ కళాశాలలో డి & ఎస్ ఫుట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో ఫుట్‌బాల్ టోర్నమెంటు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎస్సై సిహెచ్ విద్యాసాగర్, కళాశాలల కమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి, సిఆర్‌సి స్పోర్ట్స్ డైరెక్టర్ నల్లమిల్లి రాఘవరెడ్డిలు పాల్గొన్నారు. ఈ క్రీడలు నేటితో ముగుస్తాయని వారు తెలిపారు. ఈ సందర్భముగా ఎస్సై క్రీడాకారులకు క్రీడలపై పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, పిఇటి బి. రామారావు, పిఇటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాక్ మాజీ కెప్టెన్ రికార్డును ఛేదించిన కోహ్లీ

### అత్యధిక పరుగులు చేసిన ఆసియన్ కెప్టెన్

హైదరాబాద్: టీమిండియా సారథి విరాట్ కోహ్లీ సరికొత్త రికార్డు నెలకొల్పాడు. అత్యధిక పరుగులు సాధించిన ఆసియన్ కెప్టెన్‌గా చరిత్ర సృష్టించాడు. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ మిస్బా- ఉల్-హక్ పేరిట ఉన్న రికార్డును కోహ్లీ అధిగమించాడు. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా జరుగుతున్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భాగంగా కోహ్లీ 45 పరుగులు చేసి ఈ రికార్డును నెలకొల్పాడు. మిస్బా 56మ్యాచుల్లో 51.39 పరుగుల సగటుతో 4,214 పరుగులు చేశాడు. ఇందులో మొత్తంగా మిస్బా 8 సెంచరీలు చేశాడు. అయితే కోహ్లీ ఈ రికార్డును 42 మ్యాచుల్లోనే సాధించగలిగాడు. 42 మ్యాచుల్లో కోహ్లీ 65.12 సగటుతో 4,233 పరుగులు చేసి పాకిస్థాన్ క్రికెటర్ రికార్డును బద్దలు కొట్టాడు. దీంతో అత్యదిక పరుగులు చేసిన ఆసియన్ కెప్టెన్‌గా నిలిచాడు. దీంతోపాటు కోహ్లీ మరో రికార్డుకు చేరువలో ఉన్నాడు. ఇప్పటి వరకు తన టెస్టు కెరీర్‌లో 24 సెంచరీలు చేసిన కోహ్లీ మరో శతకం పూర్తి చేస్తే.. వేగంగా 25 సెంచరీలు పూర్తి చేసుకున్న రెండో బ్యాట్స్‌మెన్‌గా నిలుస్తాడు.



ఇప్పటివరకు ఈ రికార్డు డాన్ బ్రాడ్‌మన్ మీద ఉంది. ఇతడు 68 ఇన్నింగ్స్‌లో 25 సెంచరీలు చేశాడు.

# మాతృమూర్తిని పూజించడమే 'బతుకమ్మ'

హైదరాబాద్ : రకరకాల పూలతో పేర్చిన బతుకమ్మ ఆకారాలను చూస్తే.. లింగం, భూమి, గర్భం, ధాన్యరాశి ఆకారాల్లో కనిపిస్తుంటాయి. అంటే పూలన్నింటినీ గర్భాకారంలో పేర్చి ఆడి, పాడి, పూజించి పునసృష్టికి స్వాగతం పలకడం ఈ పండుగ అంతరార్థంలో కనిపిస్తుంది. మనిషి పుట్టుకకు ఆధారమైన గర్భాన్ని పూజించడం, గౌరవించడం జానపదుల సంస్కృతి. 'బతుకమ్మ'ను గర్భానికి చిహ్నంగా భావిస్తారు కాబట్టి.. గర్భపూజను, మాతృమూర్తి పూజించడమే 'బతుకమ్మ' అంటారు. తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ పండుగను నవమాసాలకు ప్రతీకగా చెప్పవచ్చు. ఈ కారణంగానే బతుకమ్మ పండుగ మహిళల సంతాన సాఫల్యతకు సంబంధించిన పండుగ అని అంటుంటారు. బతుకమ్మ వేడుకల్లో పాడే పాటల్లోనూ గర్భవతులైనవారు ఏ మాసంలో ఏం తినాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తెలిపే పాటలు ఎక్కుగా వినిపిస్తుంటాయి.

రకరకాల పూలతో పేర్చిన బతుకమ్మ ఆకారాలను చూస్తే.. లింగం, భూమి, గర్భం, ధాన్యరాశి ఆకారాల్లో కనిపిస్తుంటాయి. అంటే పూలన్నింటినీ గర్భాకారంలో పేర్చి ఆడి, పాడి, పూజించి పునసృష్టికి స్వాగతం పలకడం ఈ పండుగ అంతరార్థంలో కనిపిస్తుంది. అంటే మహిళలకు ప్రకృతితో ఉన్న అనుబంధానికి ఈ 'బతుకమ్మ పండుగ' అద్దం పడుతోంది.

బతుకమ్మ పరుగ ప్రకృతి పండుగగా, భూదేవి పండుగగా చెప్పవచ్చు. ఎందుకంటే ప్రకృతి, భూదేవి అనేవి రెండూ పునరుత్పత్తి రూపాలే. అందుకే బతుకమ్మ పాటల్లో వైద్యం, సేద్యం రెండూ కనిపిస్తాయి. బొడ్డెమ్మ, బతుకమ్మలు కడుపు పంటకు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. అందులో భాగంగానే రెండు దశల్లో ఈ బతుకమ్మ పండుగ జరుగుతుంది.

బొడ్డెమ్మ పండుగలో గద్దెకు, వెంపలిచెట్టుకు.. బతుకమ్మ పండుగలో పూలకు ప్రాధాన్యం ఇస్తారు. బొడ్డెమ్మ పండుగలో బాలికలకు బతుకమ్మ పండుగలో మహిళలకు ప్రాధాన్యం ఉంటుంది.

**మాతృస్వామ్య వ్యవస్థకు ప్రతిరూపం**

బతుకమ్మ పండుగ మాతృస్వామ్య వ్యవస్థకు ప్రతిరూపంగా కూడా చెప్పవచ్చు. ఇది తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి చిహ్నం. అందుకే బతుకమ్మ పండుగలో పురుషులకు స్థానం కనిపించదు. బతుకమ్మ ఆడే సమయంలో పురుషులు ఉండకూడదు. బాలికలు బొడ్డెమ్మలు ఆడుకునేటప్పుడు అన్నదమ్ములు రాకూడదు.

తెలంగాణలో ఇప్పుడు పూజిస్తున్న ఎల్లమ్మ, సమ్మక్కసారలమ్మ, ముత్యాలమ్మ, బతుకమ్మ అందరూ ఒకప్పటి పురుషాధిక్యతను ఎదిరించి పోరాడిన రూపాలు. ఈ పండుగలన్నీ మహిళను విముక్తి చేసుకోవడానికి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి ఏర్పాటు చేసుకున్న పండుగలే.

# ఎస్‌బీఐ నెట్ బ్యాంకింగ్ యూజర్లకు హెచ్చరిక!

దిల్లీ: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) నెట్ బ్యాంకింగ్‌కు మీ మొబైల్ నెంబరు రిజిస్టర్ చేసుకోలేదా? అయితే.. ఈ ఏడాది డిసెంబరు 1వ తేదీ తర్వాత మీ నెట్ బ్యాంకింగ్ బ్లాక్ కానుంది. దీనికి సంబంధించిన ప్రకటనను ఎస్‌బీఐ వినియోగదారుల కోసం తమ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. ఇంటర్నెట్ బ్యాంకింగ్ యూజర్లు.. వెంటనే మీ మొబైల్ నెంబరును రిజిస్టర్ చేయించుకోండి. లేదంటే డిసెంబరు 1, 2018 నుంచి మీ ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు నిలిపివేయబడును అని ఎస్‌బీఐ తన ప్రకటనలో పేర్కొంది. ఇచ్చిన గడువు లోపు మొబైల్ నెంబరును రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా సూచించింది.

ఖాతాదారుల బ్యాంకింగ్ లావాదేవీలకు సంబంధించి ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్, ఈ మెయిల్ అలర్ట్‌ల ద్వారా యూజర్లకు తప్పనిసరిగా తెలియజేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) జులై 6, 2017లో అన్ని బ్యాంకులకు సర్క్యులర్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఎస్‌బీఐ నెట్‌బ్యాంకింగ్‌కు మొబైల్ నెంబరును రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా ఖాతాదారులకు సూచించింది.

# ఆందోళన కలిగిస్తున్న జికా వైరస్

### 51కి చేరిన కేసులు

జయపుర: రాజస్థాన్‌లో జికా వైరస్ ప్రజలను వణికిస్తోంది. మరో 18 మందికి వైరస్ సోకినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో జయపురలో జికా వైరస్ సోకిన వారి సంఖ్య 51కి చేరినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. తాజాగా నమోదైన జికా కేసుల్లో పది కేసులు జయపురలోని శాస్త్రినగర్ ప్రాంతంలో నమోదయ్యాయని అధికారులు తెలిపారు. జికా వైరస్ సోకిన వారి సంఖ్య పెరుగుతూ ఉండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సెప్టెంబరు 22న జయపురలో తొలి కేసు నమోదైంది. జికా వైరస్ ప్రబలుతున్న నేపథ్యంలో వైరస్‌ను అరికట్టేందుకు అధికారులు దోమలు నివారణ చర్యలు తీసుకుంటున్నారు. గర్భిణీలు శాస్త్రినగర్ ప్రాంతంలో ఉండొద్దని, అక్కడికి వెళ్లొద్దని అధికారులు సూచించారు. జికా వైరస్‌కు సంబంధించి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు జాతీయ విపత్తు నివారణ కేంద్రం కంట్రోల్ రూంను ఏర్పాటు చేసింది. వ్యాధి సోకిన వారిని ప్రత్యేక వార్డుల్లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. జికా సోకిన వారిలో 11 మంది గర్భిణీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. జికా వైరస్ ఇంకా ఎక్కువ మందికి సోకకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పర్యవేక్షణ బృందాలను 50 నుంచి 170కి పెంచారు. భారత్‌లో జికా వైరస్ తొలిసారిగా 2017లో గుజరాత్లోని అహ్మదాబాద్‌లో బయటపడింది. తర్వాత తమిళనాడులోని కృష్ణగిరి జిల్లాలో ఈ ఏడాది జులైలో ఓ వ్యక్తికి ఈ వైరస్ సోకినట్లు తెలిసింది. వీటిని విజయవంతంగా ఎదుర్కొన్నారు.

# గిర్ అడవిలో సింహాల మరణం..

# ప్రాణాంతక ఆ ఆఫ్రికా వైరసే కారణం!



గిర్ అరణ్యంలో మృగరాజుల మరణ మృదంగం కొనసాగుతోంది. 20 రోజుల్లో 23 సింహాలు మృత్యువాతపడటం ఆందోళన కలిగిస్తోంది. ఆఫ్రికా సింహాల తర్వాత అంతటి గుర్తింపు పొందిన ఆసియా సింహాలకు ఆపద రావడంతో వన్యప్రాణి ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింహాల మరణాలు, రక్షణ చర్యలపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. మృగరాజుల మరణాలపై సుప్రీంకోర్టు కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో అసలు సింహాల మరణాలకు కారణాలేంటి? మృగరాజుల ప్రాణాలు నిలపడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? తదితర వివరాలు..

గుజరాత్‌లోని గిర్ అభయారణ్యం సింహాలకు పెట్టింది పేరు. దేశంలో అత్యధికంగా సింహాలు ఉన్న ప్రాంతం ఇదే. ఆ మాటకొస్తే.. ప్రపంచంలోనే అధికంగా సింహాలు ఉన్న ప్రాంతాల్లో ఇదొకటి. మృగరాజులు ఇక్కడ స్వేచ్ఛగా తిరుగుతాయి. శతాబ్దం కిందట ఇక్కడ 20 సింహాలు మాత్రమే ఉండేవి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా 2015 నాటికి వీటి సంఖ్య 523కు చేరింది.

**మరణాలపై భిన్నాభిప్రాయాలు**

గిర్ అరణ్యంలో కొద్ది రోజులుగా సింహాలు ఒక్కొక్కటిగా మరణిస్తున్నాయి. తొలుత అంతర్గత దాడుల కారణంగానే సింహాలు మరణించాయని అధికారులు భావించారు. సింహాల మృతదేహాలపై గాయాలుండటం కూడా ఈ అనుమానాలకు బలమిచ్చింది. అయితే.. 3 వారాల్లోనే 23 సింహాలు మరణించడం ఆందోళన కలిగించింది. అంతర్గత దాడులు కాకుండా ఏదో అంతుచిక్కని వ్యాధి కారణంగానే మృగరాజులు మరణిస్తున్నాయనే నిర్ధారణకు అధికారులు వచ్చారు. ఆ దిశగా పరిశోధన సాగించారు.

# హైదరాబాద్ టెస్ట్‌లో రెండోరోజూ భారత్‌దే..!



వెస్టిండీస్‌తో హైదరాబాద్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్ జోరు కొనసాగిస్తోంది. ఆటలో రెండో రోజైన శనివారం తొలి సెషన్‌లోనే వెస్టిండీస్ జట్టుని 311 పరుగులకి ఆలౌట్ చేసిన టీమిండియా.. ఈరోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 308/4తో మెరుగైన స్థితిలో నిలిచింది. క్రీజులో రిషబ్ పంత్ (85 బ్యాటింగ్: 120 బంతుల్లో 10ఇ4, 2ఇ6), అజింక్య రహానె (75 బ్యాటింగ్: 174 బంతుల్లో 6ఇ4) ఉండగా.. భారత్ ఇంకా 3 పరుగులు తొలి ఇన్నింగ్స్‌లో వెనకబడి ఉంది. ఓపెనర్ కేఎల్ రాహుల్ (4), చతేశ్వర్ పుజారా (10) ఫెయిలైనా యువ ఓపెనర్ పృథ్వీ షా (70: 53 బంతుల్లో 11ఇ4, 1ఇ6) అర్ధశతకంతో మెరిశాడు. అరంగేట్రం టెస్టులోనే శతకం బాది సూపర్ ఫామ్‌లో ఉన్న పృథ్వీ షా ఎడాపెడా బౌండరీలు బాదేశాడు. ఈ క్రమంలోనే అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్న ఈ 18 ఏళ్ల క్రికెటర్.. జట్టు స్కోరు 98 వద్ద ఔటయ్యాడు. అనంతరం వచ్చిన కెప్టెన్ విరాట్ కోహ్లీ (45: 78 బంతుల్లో 5ఇ4) అర్ధశతకానికి చేరువలో వికెట్ చేజార్చుకున్నా.. అజింక్య రహానెతో కలిసి నాలుగో వికెట్‌కి 60 పరుగుల కీలక భాగస్వామ్యంతో జట్టుని మెరుగైన స్కోరు దిశగా నడిపించాడు. శనివారం ఓవర్‌నైట్ స్కోరు 295/7తో తొలి ఇన్నింగ్స్‌ని కొనసాగించిన వెస్టిండీస్ జట్టులో రోస్టన్ చేజ్ (106: 189 బంతుల్లో 8ఇ4, 1ఇ6) ఆరంభంలోనే శతకాన్ని నమోదు చేశాడు. అయితే.. ఆ తర్వాత కొద్దిసేపటికే ఉమేశ్ యాదవ్ (6/88) బంతితో చెలరేగి బిషు (2), రోస్టన్ చేజ్, గాబ్రిల్ (0) పెవిలియన్ బాట పట్టించడంతో.. తొలి సెషన్‌లోనే వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్ ముగిసింది. నిన్న కుల్దీప్ యాదవ్ 3, అశ్విన్ ఒక వికెట్ తీసిన విషయం తెలిసిందే.



*దివంగత నేత మాజీ ఎంపీ, యమ్మెల్సీ గీతం వర్సిటీ అధినేత, డాక్టర్ ఎం.వీ. వీ ఎస్ మూర్తి కి నివాళులర్పింస్తున్న మాజీ మంత్రి , ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ , ఉత్తరాంధ్ర చర్చ వేదిక దక్షిణ నియోజకవర్గ కన్వీనర్ కె. వేణుగోపాల్ ,(జనప్రియ)తదితరులు*

# తెరాస సర్కార్ నుంచి నాకు ప్రాణహాని

## కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రజత్‌కుమార్, సంయుక్త ఎన్నికల ప్రధానాధికారి ఆమ్రపాలిని కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కలిశారు. భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తెరాస అధినేత, సీఎం కేసీఆర్ తనకు రూ.10 కోట్లు ఇస్తానన్నారంటూ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఈసీకి ఫిర్యాదు చేసినట్లు రేవంత్ తెలిపారు. నాయిని వ్యాఖ్యల ఆధారంగా సుమోటోగా కేసు నమోదు చేయాలని.. లేదంటే తన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేయాలని కోరానన్నారు. నాయిని స్టేట్‌మెంట్ రికార్డు చేసి కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని కోరినట్లు వెల్లడించారు.

డీజీపీ మహేందర్ రెడ్డి గతంలో నాగార్జునసాగర్‌లో జరిగిన తెరాస నేతల శిక్షణకు హాజరైనందున ఆయనపై తనకు నమ్మకం లేదని.. కేంద్ర సంస్థల సిబ్బందితో తనకు భద్రత కల్పించాలని కోరినట్లు రేవంత్ చెప్పారు. ఇటీవల మంత్రి జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర రెడ్డి, ఎంపీ బాల్క సుమన్ తనను భౌతికంగా అంతమొందిస్తామని హెచ్చరించారని.. తెరాస సర్కార్ నుంచి



తనకు ప్రాణహాని ఉన్నట్లు ఫిర్యాదు చేశానన్నారు. తనకు కేంద్ర భద్రతా సంస్థల ద్వారా రక్షణ కల్పించాలని ఎన్నికల సంఘం అధికారులను కోరినట్లు రేవంత్ వివరించారు.

# సీఎం రమేశ్ కార్యాలయంలో కొనసాగుతున్న ఐటీ సోదాలు



హైదరాబాద్ : తెదేపా నేత, రాజ్యసభ సభ్యుడు సీఎం రమేశ్ కార్యాలయంలో ఐటీ సోదాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. సాగర్ సొసైటీలోని సీఎం రమేశ్ కార్యాలయంలో అధికారులు పలు పత్రాలను పరిశీలిస్తున్నారు. నిన్న ఉదయం ప్రారంభమైన ఈ సోదాల్లో దాదాపు 60 మంది అధికారులు పాల్గొంటున్నారు. ఈ సోదాలు రేపటి వరకూ కొనసాగవచ్చని సమాచారం.

సీఎం రమేశ్ ఇళ్లు, కార్యాలయాలపై శుక్రవారం ఆదాయ పన్ను శాఖ అధికారులు పెద్ద సంఖ్యలో మోహరించి తనిఖీలు చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌తోపాటు ఆయన సొంత ఊరైన కడప జిల్లా యర్రగుంట్ల మండలం పోట్లదుర్తి గ్రామంలోనూ ఏకకాలంలో సోదాలు చేశారు. ఒక్క హైదరాబాద్‌లోనే దాదాపు 60 మంది అధికారులు బృందాలుగా విడిపోయి మొత్తం 12 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. కడపలో మరో ఐదు బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నాయి. ఏపీ పునర్విభజన చట్టం అమలుపై కేంద్రం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా రాజ్యసభలో విభజన హామీలపై గళమెత్తడం, కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలంటూ దీక్షలు చేపట్టడంతో సీఎం రమేశ్‌పై కేంద్రం కక్షసాధిస్తోందని తెదేపా నేతలు ఆరోపిస్తున్నారు.

# బతుకమ్మ సంబరాల్లో న్యూజిలాండ్ ప్రధాని



న్యూఢిల్లీ: తెలంగాణ సంప్రదాయ పండగ బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఉన్న తెలంగాణ వాసులు కూడా ఈ బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకొంటున్నారు. న్యూజిలాండ్‌లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఆ దేశ ప్రధానమంత్రి జెసిండా ఆర్డెర్న్ పాల్గొని సందడి చేశారు. న్యూజిలాండ్‌లోని తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానికంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకకు హాజరైన ఆ దేశ ప్రధాని జెసిండా తెలంగాణ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ ఫొటోలను కేటీఆర్ ట్విటర్ ద్వారా పంచుకున్నారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న జెసిండాకు ధన్యవాదాలు తెలిపారు. ఓ దేశ ప్రధాని బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం ప్రపంచ చరిత్రలో ఇదే తొలిసారి అని కేటీఆర్ ఆనందం వ్యక్తం చేశారు. బతుకమ్మ సంబరాలు నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్‌కు అభినందనలు తెలిపారు.

# సాక్షి నవాజ్‌కు జాతీయ స్థాయి అవార్డు



విజయవాడః రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో సాక్షి దినపత్రిక ఫోటోగ్రాఫర్లకు అవార్డులు వరించాయి. స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో ఆంధ్రప్రదే, తెలంగాణకు చెందిన సాక్షి ఫోటో జర్నలిస్టులు పలు అవార్డులు గెలుపొందారు. స్పాట్ న్యూస్ పిక్చర్ విభాగంలో జి. వీరేష్ (అనంతపురం), కె. చక్రపాణి (విజయవాడ), ఎండీ నవాజ్ (విశాఖపట్నం)కు కన్సొలేషన్ బహుమతులు లభించాయి. వి. రూజిన్ టిపాలియన్ (విజయవాడ), వీరభగవాన్ తెలగారెడ్డి (విజయవాడ), జి. సుబ్రహ్మణ్యం (తిరుపతి), పి. విజయకృష్ణ (విజయవాడ), ఎం. వెంకట రమణ (గుంటూరు)లకు స్పాట్ న్యూస్, జనరల్ న్యూస్ విభాగాల్లో శ్యాఫ్ ఎఛీవ్‌మెంట్ అవార్డులు దక్కాయి. ఎన్. కిషోర్ (విజయవాడ), ఎం. మనువిశాల్ (విజయవాడ)లకు ఎఫ్ఐసి హానర్‌బుల్ మెన్షన్ అవార్డులు వరించాయి. తెలంగాణలో శివకోల్లాజు (యాదాద్రి)కు బెస్ట్ ఇమేజ్ ఆఫ్ ఇయర్ అవార్డు లభించగా, ఎం. రవికుమార్ (హైదరాబాద్), దశరథ్ రజ్వా (కొత్తగూడెం),కు స్పాట్ న్యూస్ పిక్చర్ విభాగంలో కన్సులేషన్ బహుమతి దక్కింది. గుంటుపల్లి స్వామి (కరీంనగర్)కు జనరల్ న్యూస్ విభాగంలో మారుతి రాజు మెమోరియల్ అవార్డు లభించింది. వీరికి నవంబర్ 1న విజయవాడలో మధుమహాలక్ష్మి కల్చరల్ సెంటర్‌లో అవార్డులు ప్రదానం చేయనున్నట్లు కాంటెస్ట్ చైర్మన్ టి. శ్రీనివాసరెడ్డి తెలిపారు.



# మూర్తి సేవలు చిరస్మరణీయం

**విశాఖ విస్తరణకు అనేక పథకాలు .. వివిధ హోదాల్లో చురుకైన పాత్ర**

**ఉత్తరాంధ్ర పెద్ద దిక్కును కోల్పోయింది .. మూర్తి ఆశయ సాధనకు కృషి చేయాలి**

**కీ.శే. ఎంవివిఎస్ మూర్తి సంస్మరణ సభలో వక్తలు .. మంత్రి గంటా నివాళి**





విశాఖ సిటీః విశాఖ నగరాభివృద్ధికే కాక పట్టణంలో టీడీపీ పునాదికి, విస్తరణకు అనేక రంగాలలో విశేష కృషి చేసిన మహనీయుడు, పార్లమెంటు సభ్యునిగా, విశాఖ నగరాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా, శాసనమండలి సభ్యునిగా ఆయన సేవలు చిరస్మరణీయమైనవని పలువురు వక్తలు మూర్తి సేవలను కొనియాడారు. నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న నగర అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం కీ.శే. ఎంవివిఎస్ మూర్తి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి గంటా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరానికి మూర్తి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యావేత్తగా, వ్యాపారవేత్తగా, రాజకీయ నాయకునిగా, కళాభిమానిగా, సంఘ సంస్కర్తగా, వివిధ రంగాలలో వారు చేసిన సేవలు అనుపమానమైనవని మంత్రి గంటా పేర్కొన్నారు. రాజకీయాలలో ఉత్తమ పార్లమెంటేరియన్‌గా మంచి గుర్తింపు పొందారన్నారు. నగరాభివృద్ధికి అనేక పథకాలు చేపట్టి నగర విస్తరణకు మూర్తి విశేషంగా కృషి చేశారన్నారు. మూర్తి మరణంతో ఉత్తరాంధ్ర పెద్ద దిక్కును కోల్పోయిందని శోకతప్త హృదయంతో కన్నీటిపర్యంతమయ్యారు. మూర్తితో పాటుగా తాను కూడా అనకాపల్లి ఎంపీగా పని చేసిన నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆయన సేవలు చిరస్మరణీయంగా విశాఖ వాసులు గుర్తుంచుకుంటారని, మూర్తి పట్ల కృతజ్ఞతాభావంగా ఆయన శిలావిగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలని తీర్మానించారు. మూర్తి మరణం ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి తీరని లోటని, కార్యకర్తలు మనస్తాపతం చెందకుండా ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. విద్యాభివృద్ధికి మూర్తి చేసిన సేవలు అంతులేనివని అంటూ ఎన్నో పాఠశాలలు, కళాశాలలు స్థాపించి దేశంలోనే పేరెన్నికగన్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించి దేశ విదేశాలలో ఉద్యోగం చేస్తున్న వారిలో గీతం విద్యార్థులుండడం గీతంకే గర్వకారణమన్నారు.





ఈ సందర్భంగా అర్బన్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు వాసుపల్లి గణేష్ కుమార్, గాజువాక, పెందుర్తి, యలమంచిలి ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి, పంచకర్ల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. విశాఖ నగరానికి మూర్తి సేవలు నిరుపమానమైనవని పేర్కొన్నారు. మాజీ మంత్రులు ఆర్ఎస్‌డిపి అప్పలనరసింహ రాజు, మణి కుమారి, మాజీ ఎమ్మెల్యే ఎస్ఎ రెహమాన్, తదితరులు మూర్తితో ఉన్న పరిచయం, అతనితో కలిసి పని చేసిన అనుభవాలు గుర్తుకు తెచ్చుకున్నారు.

కుటుంబ సభ్యులైన మూర్తి మనవడు శ్రీభరత్ మాట్లాడుతూ తన తాత లేని లోటు తన కుటుంబానికే కాకుండా నగరానికి కూడా తీరని లోటని అన్నారు. మరో మనవడు భరద్వాజ్ మాట్లాడుతూ తాతమృతిపట్ల, తమ కుటుంబంపట్ల అభిమానులు చూపిన ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్, జిల్లా మాజీ అధ్యక్షుడు సుందరం పాత్రుడు, గాజువాకకు చెందిన సీనియర్ నాయకుడు ప్రసాదరావు తదితరులు పాల్గొని ఎంవివిఎస్ మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.

# వైఎస్ఆర్ సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీగా రామజోగి



విశాఖ సిటీః వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లాకు చెందిన బంద్రెడ్డి రామజోగిని స్టేట్ జాయింట్ సెక్రటరీగా (విశాఖ పట్నం దక్షిణ నియోజకవర్గం) నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి రామజోగికి ఉత్తర్వులు అందజేశారు. బంద్రెడ్డి రామజోగి గత 3 దశాబ్దాలు పైచిలుకు జాతీయ కాంగ్రెస్ పార్టీకి విశిష్టమైన సేవలందిస్తూ పలువురు కాంగ్రెస్ పార్టీ మన్ననలను పొందారు. ఆనాటి పీసీసీ అధ్యక్షుడు జలగం వెంగళరావు సారథ్యంలో నగర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా పని చేశారు. వి. హనుమంతరావు స్టేట్ యూత్ ప్రెసిడెంట్‌గా ఉన్న కాలంలో విశాఖ నగర యూత్ సెక్రటరీగా పని చేశారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి దగ్గర నుండి విశాఖపట్నం రాజకీయాలలో పెనుమార్పులు తీసుకువచ్చిన ద్రోణంరాజు సత్యనారాయణ, గుడివాడ గురునాధరావు లాంటి పెద్దల సహచర్యంలో పలు పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిం చారు.

రాష్ట్రంలో ఒక బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన రామజోగి విశాఖపట్నం జిల్లా కాపు సంఘం అధ్యక్షునిగా ఆ సంఘాభివృద్ధికి విశేష సేవలందించారు. వైజాగ్ బిల్డర్ అసోసియేషన్ చైర్మన్‌గా పలు సేవలందిం చారు. ఈ సందర్భంగా రామజోగి మాట్లాడుతూ ఇటీవల కాలంలో జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర నలుమూలలను కలుపుకుని సాగిస్తున్న ప్రజాసంకల్ప యాత్రకు, జగన్ 'నవరత్నాలు'కు ఆకర్షితుడనై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలియజేశారు. తనపై నమ్మకంతో తనకు కేటాయించిన ఈ పదవికి మరింత వన్నె తెచ్చేవిధంగా పార్టీ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని తనవంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రటరీగా (విశాఖ పట్నం దక్షిణ నియోజకవర్గం) తనను నియమించిన జాతీయ అధ్యక్షులు జగన్‌మోహన్ రెడ్డి, పార్టీ పెద్దలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, విజయసాయి రెడ్డి, తైనాల విజయ్‌కుమార్, మళ్ళ విజయప్రసాద్, డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి లాంటి పార్టీ పెద్దలకు తాను ఎప్పుడూ విధేయుడిగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయగల వాడినని తానెప్పుడూ కృతజ్ఞతతో ఉంటానని బంద్రెడ్డి రామజోగి తెలియజేశారు.





తిత్లీ ప్రభావిత గ్రామాల్లో బైక్‌పై

## లోకేశ్ పర్యటన

పలాస: శ్రీకాకుళం జిల్లాలోని తిత్లీ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి లోకేశ్ పర్యటించారు. మందస మండలం హరిపురంతో పాటు మరికొన్ని ఉద్దానం గ్రామాల్లో ఎంపీ రామ్మోహన్ నాయుడుతో కలిసి బైక్‌పై ఆయన తిరిగారు. గ్రామాల్లో బాధితులు, రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఎక్కడికక్కడ కూలిపోయిన కొబ్బరి, జీడి, మామిడి తోటలను మంత్రి పరిశీలించారు. తుపానుతో తీవ్రంగా నష్టపోయామని తమను ఆదుకోవాలని బాధితులు లోకేశ్‌ను కోరారు. తాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మతులు, పారిశుద్ధ్యం పనులు వేగవంతం అయ్యేలా అక్కడికక్కడే మంత్రి అధికారులకు ఆదేశాలిచ్చి చర్యలు తీసుకున్నారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750





VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com